http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

మంగళవారం 19 డిసెంబర్ 2023

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

రంగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 227 | పేజీలు : 8 | ఎడిటర్ : యు శేఖర్ | సోమవారం 18 డిసెంబర్ 2023 | వెల : 4/-

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



# కరాచీ ఆస్పత్రిలో దావూద్ ఇబ్రహీం?

**ఇస్లామాబాద్:** అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని సమాచారం. పాకిస్థాన్‌లోని కరాచీ ఆసుపత్రిలో చేరినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దావూద్ ఇబ్రహీంపై విషప్రయోగం జరిగిందని సోషల్ మీడియాలో అనేక కథనాలు ఇప్పటికే వెలువడ్డాయి. అయితే ఈ నివేదికల నిజానిజాలపై ఎటువంటి నిర్ధారణ లేదు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. దావూద్ ఇబ్రహీం రెండు రోజుల క్రితం ఆసుపత్రి పాలయ్యాడు. ఆసుపత్రి లో పటిష్ట భద్రత నడుమ చికిత్స చేయించుకుంటున్నాడు. దావూద్ చికిత్స కొనసాగుతున్న ఫ్లోర్‌లో ఆయన ఒక్కర్నే ఉంచినట్లు సమాచారం. ఆసుపత్రి వైద్యులు, దావూద్ సన్నిహిత కుటుంబ సభ్యులకు మాత్రమే ఆ ఫ్లోర్‌లోకి ప్రవేశం ఉందని తెలుస్తోంది.

దావూద్ ఆసుపత్రిలో చేరడంపై అతని బంధువులు అలీషా పార్కర్, సాజిద్ వాగ్లే నుండి మరింత సమాచారాన్ని రాబట్టేందుకు ముంబై పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఆయన రెండో పెళ్లి చేసుకున్న తర్వాత కరాచీలో ఉంటున్నాడని దావూద్ ఇబ్రహీం సోదరి హసీనా పార్కర్ కుమారుడు జనవరిలో నేషనల్ ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీ (ఎన్ఐఏ)కి తెలిపిన విషయం తెలిసిందే. కరాచీ ఎయిర్‌పోర్టును దావూద్ ఇబ్రహీమ్ అనుయాయులే నియంత్రిస్తున్నారని ఎన్ఐఏ ఛార్జిషీట్‌లో పేర్కొన్న విషయం కూడా తెలిసిందే.

మరోవైపు దావూద్ ఇబ్రహీంకు దగ్గరి బంధువు అయిన క్రికెటర్ జావేద్ మియందాద్‌ను, అతడి కుటుంబాన్ని హౌజ్ అరెస్ట్‌లో పెట్టింది అక్కడి ప్రభుత్వం. జావేద్ మియందాద్, అతడి కుటుంబం బహిరంగంగా ఉండడం అంత శ్రేయస్కరం కాదని, మియందాద్ రక్షణ కోసమే అతడిని హౌజ్ అరెస్ట్‌లో పెట్టినట్టు పాక్ మీడియా వర్గాలు వెల్లడించాయి.

**రూ.55 వేలకోట్ల దావూద్ ఇబ్రహీం వ్యాపార సామ్రాజ్యం**



దావూద్ కరాచీలో ఉంటున్నట్లు గతంలోనే వార్తలు వచ్చాయి. మూడు దశాబ్దాలుగా ఈ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ పాకిస్థాన్ అడ్డాగా దందాలు, అక్రమ వ్యాపారాలను నడుపుతున్నాడు. దావూద్ వ్యాపారం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు విస్తరించింది. అతని భార్య జుబీనాజరీన్, సోదరుడు అనీస్ సహకారంతో ఇదంతా నడుస్తోందని కొన్ని మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. 1980-90 మధ్య కాలంలో దావూద్ వ్యభిచారం, డ్రగ్స్, గ్యాంబ్లింగ్ వ్యాపారాలతో కోట్లు గడించాడు. ప్రపంచ ఉగ్రవాద సంస్థ డీ-కంపెనీకి అధిపతిగా మారాడు. దావూద్ ఇబ్రహీం, అతని అనుచరులు నిర్వహిస్తున్న కొన్ని వ్యాపారాలు ఈ కింది విధంగా ఉన్నట్లు సమాచారం.

**చమురు, లూబ్రికెంట్లు:** ఒయాసిస్ ఆయిల్ %డ% లూబ్ ఎల్‌సీసీ అనే దుబాయ్ ఆధారిత కంపెనీ చమురు, లూబ్రికెంట్ల వ్యాపారం సాగిస్తోంది. ఇది డీ-కంపెనీల్లో ఒకటిగా ఉన్నట్లు తెలిసింది.

**డైమండ్స్:** అల్-నూర్ డైమండ్స్ అనేది దుబాయ్‌లోని వజ్రాల వ్యాపార సంస్థ. ఇది డి-కంపెనీకి మనీలాండరింగ్‌కు సహకరిస్తుందని గతంలో అనుమానాలు వ్యక్తం అయ్యాయి.

పవర్: ఒయాసిస్ పవర్ ఎల్‌సీసీ దుబాయ్ ఆధారిత కంపెనీ. ఇది విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ సెక్టార్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇది డీ-కంపెనీకి సహకరిస్తుందని నమ్ముతుంటారు.

**నిర్మాణ రంగం:** డాల్ఫిన్ కన్‌స్ట్రక్షన్ అనేది నిర్మాణం, రియల్ ఎస్టేట్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న దుబాయ్ ఆధారిత కంపెనీ. ఇది డీ-కంపెనీకి మద్దతు తెలుపుతుందని కొన్ని కథనాల ద్వారా తెలిసింది.

**ఎయిర్‌లైన్స్:** ఈస్ట్ వెస్ట్ ఎయిర్‌లైన్స్‌ను దావూద్ ఇబ్రహీం సోదరుడు అనీస్ ఇబ్రహీం స్థాపించాడు. ఈ సంస్థను స్మగ్లింగ్, పన్ను ఎగవేత ఆరోపణలతో 1996లో మూసివేశారు.

ఇవి దావూద్ ఇబ్రహీం, అతడి డీ-కంపెనీతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న కొన్ని కంపెనీలని మీడియా కథనాల ద్వారా తెలిసింది. అయితే వీటికి సంబంధించిన ఎలాంటి నిర్ధారణలు లేవు. దావూద్ పాకిస్థాన్, యుఏఈ, ఆఫ్రికా, యూరప్, ఆసియాలోని వివిధ దేశాల్లో పెట్టుబడులు పెట్టినట్లు కొందరు చెబుతుంటారు. అతను హవాలా మనీతో ఈ సామ్రాజ్యాన్ని సృష్టించారని చాలా మంది అభిప్రాయపడుతుంటారు. ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నకిలీ కరెన్సీ, గన్ సప్లైతో దావూద్‌కు సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలున్నాయి. ఫోర్బ్స్ ప్రకారం గ్యాంగ్‌స్టర్లలో దావూద్ అధిక ధనవంతుడిగా నిలిచాడు. 2015లో అతని ఆస్తుల నికర విలువ 6.7 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీ లెక్కల ప్రకారం అప్పట్లోనే రూ.55 వేల కోట్లుగా ఉంది.

దావూద్ పేరుపై ఒక హోటల్ కూడా ఉంది. ఇప్పటికే దావూద్‌కు చెందిన అనేక ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. పైగా ఇండియాలో ముంబైతో పాటు ఇతర నగరాల్లో సైతం ఆస్తులను కలిగి ఉన్నట్లు సమాచారం. 2జీ స్పెక్ట్రమ్ సహా అనేక కుంభకోణాల్లో దావూద్ పాత్ర ఉందని తెలిసింది

## ఒకేసారి 33 మంది సభ్యుల సస్పెన్షన్

**న్యూఢిల్లీ :** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. లోక్‌సభలో దాడి ఘటన తరవాత ప్రతిపక్షాలు ఆందోళనలు చేస్తున్నాయి. ప్రధాని మోదీ సభలో మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నాయి. సభలో ప్రవర్తనా నియమావళి పాటించని కారణంగా ఇప్పటికే పలువురు ఎంపీలు సస్పెండ్ అయ్యారు. ఇప్పుడు మరో 33 మంది ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరితో పాటు 33 మంది ఎంపీలు లోక్‌సభ నుంచి సస్పెండ్ అయ్యారు. అధిర్ రంజన్ చౌదరితో పాటు కె జయకుమార్, విజయ్ వసంత్, అబ్దుల్ ఖలేక్ సస్పెండ్‌కి గురైన వారిలో ఉన్నారు. సభ ఛాంబర్‌లో నిరసన వ్యక్తం చేసినందుకు ఈ చర్యలు తీసుకున్నారు. భద్రతా వైఫల్యం ఘటనపై సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు ఎంపీలు. గత వారమే సభలో గందరగోళం చేసినందుకు 13 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేశారు. అయితే...ఇప్పుడు సస్పెన్షన్‌కి గురైన వారిలో కొందరు ఖతీతిలతిశ్రీవణవబ అనీఎఎతిబిబివవ నుంచి రిపోర్ట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయంపై అధిర్ రంజన్ చౌదరి స్పందించారు. ఎంపీలపై సస్పెన్షన్‌ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. వారం రోజులుగా ప్రతిపక్షాలు ఈ అంశంపై వాదనలు వినిపిస్తూనే ఉన్నాయి."నాతో పాటు చాలా మంది ఎంపీలను సస్పెండ్ చేశారు. మాపై సస్పెన్షన్ వేటుని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాం. లోక్‌సభ భద్రతా వైఫల్యం ఘటనపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సభలో మాట్లాడాలన్నదే మా డిమాండ్. మీడియాలో మాత్రం రోజుకో ప్రకటన చేస్తున్నారు. సభలో మాట్లాడడానికి సమస్య ఏంటి..? పార్లమెంట్‌లో మాత్రం అసలు నోరు మెదపడం లేదు. మేం చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామనుకున్నాం.

**ప్రభుత్వం ఇలా దౌర్జన్యం చేస్తోంది"**

**అధిర్ రంజన్ చౌదరి, కాంగ్రెస్ ఎంపీ**

ఇప్పటి వరకూ ప్రధాని ఈ ఘటనపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. భద్రతా అధికారులతో మాత్రం భేటీ అయ్యారు. దాడి ఎలా జరిగిందో ఆరా తీశారు. ఎక్కడెక్కడ భద్రతా లోపాలున్నాయో వాటిని సరి చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఘటనపై స్పందించినట్టు ఆజీతినితిని ఏజీణతీజీని వెల్లడించింది. ఇలా జరగడం చాలా దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేసినట్టు తెలిపింది. ఈ దాడిని తక్కువ అంచనా వేయకూడదని భద్రతా పరంగా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరముందని మోదీ తేల్చి చెప్పినట్టు వెల్లడించింది దైనిక్ జాగరణ్.

## దేశవ్యాప్తంగా పేలుళ్లకు కుట్ర.. 8మంది ఐసిస్ ఉగ్రవాదుల అరెస్టు




**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా పేలుళ్ల కుట్రను ఎన్ఐఏ భగ్నం చేసింది. కర్ణాటక, ముంబయి, ఢిల్లీలో జరిపిన సోదాల్లో 8మంది ఐసిస్ ఉగ్రవాదులను అరెస్టు చేసింది. భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకుంది. సల్ఫర్, పొటాషియం నైట్రేట్, గన్‌పౌడర్ వంటి పేలుడు పదార్థాల నిల్వలు, ప్రతిపాదిత దాడుల వివరాలతో కూడిన పత్రాలు స్వాధీనం చేసుకున్నామని ఎన్ఐఏ అధికారులు తెలిపారు. బాకులు, నగదు, డిజిటల్ పరికరాల వంటి పదునైన ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు స్పష్టం చేసింది. బళ్లారి మాడ్యూల్‌కు చెందిన నాయకుడు మహ్మద్ సులైమాన్ అరెస్టైన వాళ్లలో ఉన్నాడు. ఉగ్రవాదులు సమాచారం పంచుకోవడానికి %×వీ% యాప్‌లను ఉపయోగించారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లోపేలుళ్లు జరపడానికి కుట్ర పన్నారని అధికారులు పేర్కొన్నారు. తమ గ్యాంగ్‌లో చేర్చుకోవడానికి కళాశాల విద్యార్థులను కూడా ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. మహారాష్ట్రలోని గత వారం ఎన్ఐఏ 40 చోట్ల దాడులు చేసి 15 మందిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## ర్యాపిడో డ్రైవర్ లైంగిక వేధింపులు.. సంస్థ రియాక్షన్ ఇదే..



బైక్‌ట్యాక్సీలపై ఆడా..మగా తేడా లేకుండా అందరికీ అవగాహన పెరుగుతోంది. మహిళలు ఎక్కువగా తమ గమ్యస్థానాలు చేరడానికి ఇటీవల బైక్‌ట్యాక్సీలను వినియోగించుకుంటున్నారు. అయితే తాజాగా ర్యాపిడో బైక్ ట్యాక్సీ డ్రైవర్ ఓ మహిళను లైంగికంగా వేధించిన సంఘటన బెంగళూరులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ర్యాపిడో డ్రైవర్ తనను లైంగికంగా వేధించాడని ఓ మహిళ ఆరోపించడంతో సదరు సంస్థ అతని ఐడీని సస్పెండ్ చేసింది. ఈ ఘటన బెంగళూరులో జరిగింది. మహిళ ఫిర్యాదు మేరకు శనివారం రాత్రి 8:30 గంటల ప్రాంతంలో టిన్ ఫ్యాక్టరీ ప్రాంతం నుంచి కోరమంగళకు రాపిడో బైక్‌పై వెళ్తుండగా డ్రైవర్ తనను లైంగికంగా వేధించినట్లు తెలిపారు. ఫోన్‌లో బ్యాటరీ తక్కువగా ఉందని చెప్పి ర్యాపిడో డ్రైవర్ రూట్ నావిగేట్ చేయడానికి తన ఫోన్ కావాలని అడిగాడన్నారు. ఆ తర్వాత బైక్‌పై వెళ్తుండగా తన పర్సనల్ విషయాలు అడిగాడని, పెట్రోల్ పంపులో అనుచితంగా తనను రెండు సార్లు తాకాడని వెల్లడించారు. చాలాకాలంగా ర్యాపిడో యాప్ ఉపయోగిస్తున్నప్పటికీ ఇలాంటి సంఘటన ఎప్పుడూ ఎదురుకాలేదని మహిళ చెప్పారు. దీనిపై ఫిర్యాదు చేయగా.. ఈ విషయాన్ని పరిశీలించి డ్రైవర్‌పై చర్యలు తీసుకుంటామని కంపెనీ వెల్లడించినట్లు బాధితురాలు తెలిపారు. ఆమె ఫిర్యాదు చేసిన కొన్ని గంటల్లోనే డ్రైవర్‌ను సస్పెండ్ చేసినట్లు ర్యాపిడో ప్రకటించిందని మహిళ వివరించారు.

# ఈ ఏటి మేటి మహిళలు వీరే!

కొద్దిరోజుల్లో 2023 ముగియబోతోంది. డిసెంబరులో సగభాగం ఇప్పటికే గడిచిపోయింది. ఈ ఏడాది ప్రపంచం లోని పలు దేశాల్లో ఊహించని పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా చర్చలలోకి వచ్చిన మహిళలు కొందరు ఉన్నారు.

**అత్యధిక సంపాదనతో..**

టేలర్ స్విఫ్ట్: ఈ సంవత్సరం వార్తల్లో ప్రముఖంగా కనిపించారు. ఫోర్బ్స్ జాబితాలో టేలర్ స్విఫ్ట్ ఐదవ స్థానంలో నిలిచారు. ఈ ఏడాది అక్టోబర్‌లో టేలర్ స్విఫ్ట్ బిలియనీర్‌గా మారారు. టేలర్ స్విఫ్ట్ పేరొందిన సింగర్. ఆమె తన పాటలు, నటన ద్వారా ఫోర్బ్స్ జాబితాలో చోటు సంపాదించిన మొదటి మహిళగా నిలిచారు. టేలర్ స్విఫ్ట్ తన పాటలు, రాయల్టీల ద్వారా 500 మిలియన్ డాలర్లు (ఒక మిలియన్ అంటే రూ. 10 లక్షలు) సంపాదించారు.

**ఇటలీకి తొలి మహిళా ప్రధానిగా..**

ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ఈ ఏడాది వార్తల్లో కనిపించారు. ఫోర్బ్స్ జాబితాలో మెలోని నాల్గవ స్థానంలో నిలిచారు. 2022, అక్టోబరు 22న మెలోని ఇటలీ పగ్గాలు చేపట్టారు. మెలోనీ ఇటలీకి తొలి మహిళా ప్రధానమంత్రి. మెలోని 2014 నుండి ఇటలీ రైట్ వింగ్ పార్టీ బ్రదర్స్ ఆఫ్ ఇటలీకి అధ్యక్షురాలిగా కూడా వ్యవహరించారు.

**ఫోర్బ్స్ జాబితాలో మూడో స్థానం..**

కమలా హారిస్ కూడా ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా వార్తల్లో ప్రముఖంగా నిలిచారు. కమలా హారిస్ అమెరికాకు చెందిన మొదటి నల్లజాతి మొదటి మహిళ. అలాగే ఆమె అమెరికా వైస్ ప్రెసిడెంట్ అయిన మొదటి దక్షిణాసియా అమెరికన్. 2021, జనవరి 20న కమలా హారిస్ యూఎస్ఏ వైస్



ప్రెసిడెంట్ అయ్యారు. ఫోర్బ్స్ జాబితాలో కమలా హారిస్ మూడో స్థానంలో నిలిచారు.

**యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షురాలిగా..**

క్రిస్టీన్ లగార్డ్.. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షురాలు. ఈ ఉన్నత పదవిని చేపట్టిన మొదటి మహిళ క్రిస్టీన్ లగార్డ్. ఆమె తన జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్నారు. యూరో జోన్ ఆర్థిక వ్యవస్థపై భారం తగ్గించేందుకు ఆమె ప్రయత్నించారు.

**అత్యంత శక్తివంతమైన మహిళగా..**

ఫోర్బ్స్ జాబితాలో యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్లేయెన్ అగ్రస్థానంలో ఉన్నారు. ఉర్సులా వాన్ డెర్లేయెన్ 2019, జూలైలో ఈ బాధ్యతలు చేపట్టారు. ఆమె యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలిగా నియమితులైన మొదటి మహిళ. ఉర్సులా వాన్ డెర్లేయన్ అత్యంత శక్తివంతమైన మహిళగా పేరొందారు.

## వర్ష బీభత్సం.. గంటల వ్యవధిలోనే రికార్డ్ వర్షపాతం

**చెన్నై:** తమిళనాడుని వర్షాలు ముంచెత్తుతున్నాయి. మొన్నటి దాకా చెన్నై నగరాన్ని అతలాకుతలం చేసిన వర్షాలు ప్రస్తుతం దక్షిణ తమిళనాడును అతలాకుతలం చేస్తున్నాయి. 12-14 గంటల వ్యవధిలో ఎడతెగని వర్షం కురిసింది. మణిముత్తర్, తిరుచెందూర్‌లలో రికార్డ్ స్థాయిలో వర్షపాతం సంభవించింది. 500 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైనట్లు వాతావరణశాఖ తెలిపింది. తమిళనాడులో ఇటీవల కాలంలో ఇంతటి స్థాయిలో వర్షపాతం రావడం ఇదే ప్రథమం. దక్షిణ తమిళనాడులోని తిరునల్వేలి, తూత్తుకుడి, కన్యాకుమారి, టెన్‌కాశి జిల్లాల్లో సోమవారం భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో ప్రభుత్వం ఈ జిల్లాల్లోని స్కూళ్లు, కాలేజీలతో పాటు బ్యాంకులు,ప్రైవేటు సంస్థల ఆఫీసులకు ఇప్పటికే సెలవు ప్రకటించింది. దక్షిణ తమిళనాడులోని తూత్తుకుడి జిల్లాలో ఆదివారం కురిసిన భారీ వర్షానికి అక్కడి పరిస్థితి గందరగోళంగా తయారైంది. పలు చోట్ల వరదలు పోటెత్తుతున్నాయి. రోడ్లపై నీరు నిలిచి రవాణాకు ఆటంకాలు ఏర్పడ్డాయి. దక్షిణ తమిళనాడులోని జిల్లాలతో పాటు దక్షిణ



కేరళ, లక్షద్వీప్‌లోనూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. 'కన్యాకుమరి, తిరునల్వేలి, తూత్తుకుడి, టెన్‌కాశీ జిల్లాల్లో భారీ వర్షాల వల్ల కలిగే నష్టాన్ని నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాం. స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(ఎస్డీఆర్ఎఫ్)కు చెందిన 250 మంది సిబ్బందిని సహాయక చర్యల కోసం నియమించాం' అని తమిళనాడు రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మంత్రి రామచంద్రన్ తెలిపారు.

## లధక్‌లో భూకంపం.. ఉత్తరభారతంలో ప్రకంపనలు



**లధక్:** లధక్‌లోని కార్గిల్‌లో సోమవారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 5.5 తీవ్రత నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. కార్గిల్‌లో భూకంపం సంభవించడంతో ఉత్తర భారతదేశం, పాకిస్థాన్‌లోని కొన్ని ప్రాంతాలలో ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేల్‌పై 5.5గా నమోదైన ఈ ప్రకంపనలు మధ్యాహ్నం 3:48 గంటలకు సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. దాదాపు 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం నెలకొని ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రకంపనలు పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో కనిపించాయి. ఈరోజు తెల్లవారుజామున పాకిస్థాన్‌లో 4.0 తీవ్రతతో భూకంపం సంభవించింది.

## ప్రపంచంలోనే అతి పెద్ద ధ్యాన మందిరం ప్రారంభించిన ప్రధాని



వారణాసి:దేశంలోనే అతిపెద్ద ధ్యాన్య మందిరం స్వర్‌వేద్ మహా ధ్యాన మందిరాన్ని ప్రధాని మోదీ సోమవారం వారణాసిలో ప్రారంభించారు. ఈ మెడిటేషన్ సెంటర్ ప్రపంచంలోనే అతిపెద్దదిగా ఖ్యాతికెక్కింది. 20 వేల మంది ఒకేసారి ధ్యానం చేసుకునేలా ఏడు అంతస్తుల్లో స్వర్‌వేద్ మహా ధ్యాన్య మందిరాన్ని నిర్మించారు. ధ్యాన మందిరాన్ని ప్రారంభించిన సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. సాంస్కృతిక చిహ్నాలను పునర్నిర్మించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. కాశీలో గడిపిన ప్రతిక్షణం మరిచిపోలేనిదని చెప్పారు. కాశీ అంటే అభివృద్ధికి పర్యాయపదంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు. ప్రధాని రెం?డు రోజుల పర్యటనలో భాగంగా ఆది, సోమ వారాల్లో వారణాసిలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

# రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఫ్రేమ్‌వర్క్: కేంద్ర మంత్రి

డ్రైవర్ల ఉద్యోగాలను కాపాడే దృష్టితో డ్రైవర్ లెస్ కార్లను భారత్‌లోకి ఎప్పటికీ అనుమతించబోమని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఐఐఎం నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రోడ్డు భద్రతా సమస్యలపై గురించి మాట్లాడుతూ కార్లలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను చేర్చడం, రోడ్లపై బ్లాక్ స్పాట్‌లను తొలగించడం లాంటి చర్యలతో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందిం చామన్నారు. ప్రజా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హైడ్రోజన్‌ను భవిష్యత్తు ఇంధనంగా ఆయన అభివర్ణించారు. కాగా ప్రస్తుత పార్లమెంటు శీతాకాల సమావేశాలలో గడ్కరీ మాట్లాడుతూ జాతీయ రహదారులపై మూలధన వ్యయం 2013-14లో రూ. 51 వేల కోట్లు ఉండగా, అది 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ. 2,40 వేల కోట్లకు పెరిగిందన్నారు. రోడ్డు,రవాణా మంత్రిత్వ శాఖకు బడ్జెట్ కేటాయింపులు 2013-14లో రూ.31,130 కోట్లు ఉండగా, 2023-24 నాటికి ఇది రూ. 2,70,435 కోట్లకు పెరిగిందని తెలిపారు.



# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

మంగళవారం 19 డిసెంబర్ 2023

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

రంగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 227 | పేజీలు : 8 | ఎడిటర్ : యు శేఖర్ | సోమవారం 18 డిసెంబర్ 2023 | వెల : 4/-



ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828




# ముందుగానే ఎన్నికలు

## పార్లమెంట్ ఎన్నికలు నెల రోజుల మందే రావచ్చు

- ఎంపీ అభ్యర్థుల ప్రకటనపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- సంక్రాంతి తర్వాత కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థుల ప్రకటన ఉంటుంది
- తెలంగాణలో ఎమ్మెల్సీ సీట్ల అంశం అధిష్ఠానం చూసుకుంటుంది
- నామినేటెడ్ పదవుల ఎంపిక బాధ్యత ఇంఛార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శులదే
- సంక్షేమ పథకాల అమలు బాధ్యత జిల్లా ఇంఛార్జ్‌లదే
- మన కార్యకర్తలు సంతృప్తి చెందేలా పనిచేద్దాం
- మనం బీఫార్మ్ ఇచ్చిన నాయకుడి ద్వారానే పథకాలు అందాలి.

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికలు నెల రోజుల మందే రావచ్చని రేవంత్ అన్నారు. అలాగే, సంక్రాంతి తర్వాత కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థుల ప్రకటన ఉంటుందని స్పష్టం చేశారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి పీఏసీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఎమ్మెల్సీ సీట్ల అంశం అధిష్టానం చూసుకుంటుంది. నామినేటెడ్ పదవుల ఎంపిక బాధ్యత ఇంఛార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శులదే. నెల రోజుల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీ ఉంటుంది. మన పార్టీ ఎమ్మెల్యే ఉన్నాడా లేదా అని కాకుండా, -మిగతా3లో



# కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలి

- సీఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ..
- ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్యలను పరిష్కరించాలి
- మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించడం అభినందనీయమన్న సంజయ్
- త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగించాలని సూచన
- పరిహారం తీసుకున్న సంతోష్ సహా మాజీ సీఎం కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలన్న బీజేపీ నేత

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ప్రశంసించారు. ఈ మేరకు బీజేపీ నేత... సీఎంకు లేఖ రాశారు. మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించడం అభినందనీయమన్నారు. త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగించాలని పేర్కొన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న మిడ్ మానేరు బాధితుల సమస్యలను లేఖలో ప్రస్తావించారు. ఒక్కో బాధిత కుటుంబానికి ఇళ్ల నిర్మాణం -మిగతా3లో

# సింగరేణి ఎన్నికలపై ఉత్కంఠ

- మరో మూడు రోజుల పాటు ఎన్నికల నిర్వహణపై ఉత్కంఠ
- ఎన్నికల వాయిదా కోరుతూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన రాష్ట్ర ఇంధన శాఖ
- కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ 21వ తేదీకి వాయిదా
- స్థానిక సంస్థల ఎన్నికలు, ఆ వెంటనే పార్లమెంట్ ఎన్నికలు ఉండే అవకాశం ఉన్నందున వాయిదా వేయాలని కోరిన ఇంధన శాఖ






## తప్పించుకోవాలని చూస్తే

# ఊరుకోం

- మేడిగడ్డపై ఉత్తమ్ సమీక్ష..
- కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎల్ అండ్ టీ ప్రతినిధులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర హెచ్చరిక
- మేడిగడ్డ బ్యారేజీ పనులకు సంబంధించి సచివాలయంలో ప్రతినిధులతో సమావేశం
- ఇంత పెద్ద ప్రాజెక్టులో నాసిరకంగా, నాణ్యత లేకుండా పనులు ఎలా చేశారు? అని నిలదీత
- మా తప్పిదం లేదంటూ కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని స్పష్టీకరణ
- మేడిగడ్డ ప్రాజెక్టుపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం

హైదరాబాద్

ఎల్ అండ్ టీ ప్రతినిధులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పనులకు సంబంధించి ఆయన సచివాలయంలో ఎల్ అండ్ టీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అతిపెద్ద ప్రాజెక్టులో ఇంత నాసిరకంగా, ఇంత నాణ్యత లేకుండా ఎలా పనులు చేశారని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి -మిగతా3లో

# ఈ రూట్‌లలో డిమాండ్ ఎక్కువ

- మరో 2,000 బస్సులు కావాలి
- వంద శాతం ఆక్యుపెన్సీ పెరిగే అవకాశం..
- చిరుద్యోగులకు పెద్ద ఊరట..
- త్వరలో ప్రయాణికుల భర్తీ రేషియో వంద శాతం
- ఇప్పుడు ఉన్న 2,600 బస్సులు ఏ మాత్రం చాలవు
- అద్దె బస్సులు తీసుకోవాల్సిందే..




హైదరాబాద్

సిటీ ఆర్టీసీ బస్సులు 'మహాలక్ష్మి'లతో కళకళలాడుతున్నాయి. మహిళా ప్రయాణికులతో కిటకిటలాడుతూ పరుగులు తీస్తున్నాయి. మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ప్రయాణ సదుపాయంతో నగరంలో ప్రయాణించే మహిళల సంఖ్య విరివిగా పెరిగింది. గతంలో రోజుకు 4 లక్షల నుంచి 5 లక్షల మంది మహిళలు ప్రయాణం చేయగా.. ఈ నెల 9న ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అమల్లోకి తెచ్చిన తర్వాత వీరి సంఖ్య అనూహ్యంగా పెరిగింది. నిత్యం సుమారు 8 లక్షల చొప్పున వారం -మిగతా3లో



## ఒకేసారి 33 మంది సభ్యుల సస్పెన్షన్

- వాడివేడిగా పార్లమెంట్ శీతాకాల సమావేశాలు
- లోక్‌సభలో దాడి ఘటన తరవాత ప్రతిపక్షాలు ఆందోళనలు
- ప్రధాని మోదీ సభలో మాట్లాడాలని డిమాండ్
- సభలో ప్రవర్తనా నియమావళి పాటించని కారణంగా ఇప్పటికే పలువురు ఎంపీలు సస్పెండ్
- ఇప్పుడు మరో 33 మంది ఎంపీలపై సస్పెన్షన్ వేటు



## కరాచీ ఆస్పత్రిలో దావూద్ ఇబ్రహీం?

- ఇబ్రహీం తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని సమాచారం
- పాకిస్థాన్‌లోని కరాచీ ఆసుపత్రిలో చేరినట్లు విశ్వసనీయ వర్గాలు
- దావూద్ ఇబ్రహీంపై విషప్రయోగం జరిగిందని సోషల్ మీడియాలో అనేక కథనాలు
- ఈ నివేదికలపై ఎలాంటి ధ్రువీకరణ ఇంకా వెలువడలేదు.
- రూ.55 వేలకోట్ల దావూద్ ఇబ్రహీం వ్యాపార సామ్రాజ్యం

# సింగరేణి కంపెనీ ఉన్నంత వరకు ఏఐటియుసి సజీవం

**గని కార్మికుల అభిమానంతోనే ఎనబై ఏళ్ళ ప్రస్థానం.**
**జీడికే వన్ ఇంక్లైన్ ద్వారా సమావేశంలో నాయకుల ఉద్ఘాటన.**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** సింగరేణి ఉన్నంతకాలం ఏఐటియుసి సజీవంగా ఉంటుందని, గని కార్మికుల అభిమానం తోనే ఎనబై ఏళ్ళ ప్రస్థానం దాటిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ లు పేర్కొన్నారు. సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జీడికే వన్ ఇంక్లయిన్ లో సోమవారం ఉదయం ఏడు గంటలు మరియు తొమ్మిది గంటలకు జరిగిన ద్వారా సమావేశాల్లో వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి లో ఏఐటీయుసి ఎల్లప్పటికీ కార్మికులకు అండదండగా ఉంటూ సింగరేణి కంపెనీ ఉన్నంతవరకు ఏఐటీయూసీ సజీవంగా ఉంటుందని కని కార్మికుల అభిమానంతో 80 ఏళ్లుగా నిరంతరాయంగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే ఉండదన్నారు. సింగరేణి లో ఎన్నో అగ్రిమెంట్లు గుర్తింపు సంఘం గా ఉండి కూడా సమ్మె చేసి ఓపెన్ కాస్టులలో బొగ్గు తీసే చోట కార్మికులు మాత్రమే ఉండేలా ఒప్పందం చేసిన ఘనత ఏఐటియుసి దేనిని వారు పేర్కొన్నారు. వారసత్వ ఉద్యోగాల పేరును కారుణ్య నియామకాలనే ముద్దు పేరుపెట్టి కాసుల దందా చేసిన టీబీజీకేఎస్ యూనియన్ బిఆర్ఎస్ ప్రభుత్వం పడిపోగానే కనుమరుగయ్య స్థితికి వచ్చిందని, ఇప్పుడు మరో అధికార పార్టీ అనుబంధంగా ఉన్న యూనియన్ లోకి వలసలు మొదలయ్యాయని ఇలాంటి ఫిరాయింపుదారులను కార్మికులు దరిచేరనీయకూడదని వారు ఉద్బోధించారు. ఇన్నాళ్లు నిద్రావస్థలో ఉన్న ఐఎన్టియుసి సర్కారు రాగానే సంబరపడిపోయి సరికొత్త వేషాలతో ప్రచారానికి వస్తున్నారని పాత సీసాలో కొత్త సార అలాంటిదేనని, వీళ్లు ప్రభుత్వానికి, యాజమాన్యానికి వ్యతిరేకంగా పోరాడలేరని, ప్రశ్నించలేరని కేవలం తొత్తులుగానే ఉంటారని వారన్నారు. ఏఐటియుసి చేసింది చెబుతుందని , చెప్పింది చేస్తుందనేది ఇంతకాలం రుజువైన సంగతి కార్మికులు గుర్తుతెరిగిందేనని వారు తెలిపారు. భవిష్యత్తులో ప్రకటించిన ప్రణాళికకు అమలు కోసం చిత్తశుద్ధిగా, నిజాయితీగా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. దీపావళి బోనస్, లాభాల్లో వాటా, పెన్షన్ సాధన యాక్టింగ్ క్లర్కుల పర్మనెంట్, ఎస్.డి.ఎల్.ఆపరేటర్లకి క్యాటగిరి పెంపు మొదలైన హక్కులు సాధించిందని, రేపు రానున్న కాలంలో సొంత ఇంటి పథకం, సింగరేణి స్కూల్లో సీబీఎస్ఈ సిలబస్, కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యం, అలవెన్సుపై ఇన్కమ్ టాక్స్ కంపెనీ చెల్లించే విధంగా, మారు పేర్లను మార్పించడానికి మొదలైన 48 డిమాండ్ల తో కూడిన ఎన్నికల మేనిఫెస్టోను ఏఐటియుసి సాధించి తీరుతుందని వారు



ప్రకటించారు. సింగరేణి లో నిరంతరం కార్మిక వర్గ సంక్షేమం కోసం పాటు పడుతున్న ఏఐటియుసి ని డిసెంబర్ 27 న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశాల్లో నాయకులు సంకె అశోక్, బోగ సతీష్ బాబు, గండి ప్రసాద్, కన్నం లక్ష్మి నారాయణ, పెర్క మహేందర్, మానాల శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి,సిర్ర మల్లికార్జున్, రామగిరి అంకుల్, పెరుమాండ్ల రమేష్, మారం దేవేందర్ రెడ్డి, బొమ్మక జగదీష్, అప్పాని నగేష్, బుర్ర భాస్కర్, ఏ.వి.ఎస్ ప్రకాశ్, గుండు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ వందనం స్వీకరించిన మంత్రి శ్రీధర్ బాబు



**అగ్నిధార న్యూస్ మంథని :** మంత్రి పదవిని స్వీకరించి మొదటిసారిగా మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కు వచ్చిన సందర్భంగా పోలీస్ ల గౌరవ వందనం స్వీకరించిన శ్రీధర్ బాబు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ లో కుళ్లిపోయిన గుడ్లు సరపర



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని నంబర్ వన్ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అందించిన ఉడకబెట్టిన గుడ్లు కుళ్లిపోయి పురుగులు కనిపించాయి. అంగన్వాడి కేంద్రంలో ఓ చిన్నారికి ఇచ్చిన ఉడకబెట్టిన గుడ్డు ఇంటికి తీసుకువెళ్లాడు. తల్లి గుడ్డు పొట్టు తీసి చూడగా కుళ్ళిపోయి పురుగులు కనిపించాయి. దీంతో పిల్లలకు కుళ్లిన గుడ్లు అందివ్వడమేంటని తల్లి దండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై అంగ న్వాడీ టీచర్ ను అడగగా కాంట్రాక్టర్ నాణ్యత లేని గుడ్లు సరఫరా చేస్తున్నారని ఉడకబెట్టేటప్పుడు తెలిసిన వాటిని తీసేసి నాణ్యమైన గుడ్లను ఉడకబెట్టి చిన్నారులకు అందజేస్తు న్నామని తెలిపారు. అధికారులు చూసి చూడనట్లు ఉండడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని కొందరు తెలిపారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ఆశా కార్యకర్తలు



**అగ్నిధారన్యూస్, వనపర్తిజిల్లా:** వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామంలో సోమవారం ఆశ వర్కర్లు వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి ని శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారిగా మద్దిగట్ల గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను గ్రామస్తులు ఆశా కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లతో ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలు అందించేందుకు క్షేత్రస్థాయిలో విధిని నిర్వహిస్తున్నారని అన్నారు. ఆశా కార్యకర్తల సమస్యలను త్వరలోనే ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మ హుండీ ఆదాయం రూ.53 లక్షలు





**అగ్నిధార న్యూస్,పాపన్నపేట:** తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం.80 రోజుల దేవస్థాన హుండీని సోమవారం గోకుల్ షెడ్ లో లెక్కించారు.కాగా..53 లక్షల 36 వేల 886 రూపా యల ఆదాయం సమకూరిందని,ఇట్టి ఆదాయాన్ని దేవస్థాన బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్ రెడ్డి తెలిపారు.చైర్మన్ బాలాగౌడ్ మాట్లాడుతూ. దుర్గమ్మ ఆశీస్సులతో భక్తులందరికి మంచి జరగాలన్నారు. త్వరలో ఎండోమెంట్ అధికారుల సూచనలతో, వారి పర్యవేక్షణ లో పూర్తి మిశ్రమ వెండి,బంగారం లెక్కల వివరాలు వెల్లడిస్తామ న్నారు.ఇందులో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ శివరాజ్,పరిశీలకులు రంగారావు, పాలక మండలి సభ్యులు వెంకటేశం, యాదగౌడ్, మోహన్ రావు, మనోహర్,బాగారెడ్డి,రాగి చక్రపాణి, శ్రీ రాజరాజేశ్వరి సేవాస మితి సభ్యులు సునితా రెడ్డి,సతీష్ కుమార్, ఆలయ సిబ్బంది లక్ష్మినారాయణ,సూర్య శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న దీపాలంకరణ పోటీలు

**అగ్నిధార న్యూస్ మంథని :** సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారము మహిళలకు స్థానిక కమ్యూనిటీ హాల్ నందు దీపాలంకరణ పోటీలను నిర్వహించారు.ఈ దీపాలంకరణ పోటీలకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రకరకాల రంగవల్లులు వేసి దీపాలతో అలంకరించారు.ఈ పోటీలను సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి సుధాకరరావు, కె.విజయలక్ష్మి వెంకటేశ్వర్లు ప్రారంభించారు.తదనంతరం దీపాలంకరణ చేసిన రంగవల్లు లను పరిశీలించి ఉత్తమ దీపాలంకరణ లను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మహిళలు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని, ఈ లాంటి పోటీలను సింగరేణి సంస్థ గత కొద్ది సంవ్సరాలుగా నిర్వహిస్తూ మహిళలను ప్రోత్సహిస్తుందన్నారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణము నందు ఈనెల 23న నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో



బహుమతులు అందజేయబడునని తెలియజేశారు.ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గుర్రం శ్రీహరి,డివై పీఎం వి. సునీల్ ప్రసాద్, గీతారాణి , హారిని, సేవా కార్యదర్శి కే .మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఆర్. ఉమాదేవి, కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ ఆర్.లక్ష్మణ్, సేవా కోఆర్డినేటర్ బి. రాయమల్లు,కే. సుధాకర్,సేవా సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణికి 108 దరఖాస్తులు

**అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్,మాధురి**

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి )"** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలి అధికారులు నిర్ణీత సమ యంలోగా ప్రజావాణికి హాజరు కావాలి శాఖపరమైన కార్య క్రమాలపై దృష్టి సారించాలి....అదనపు కలెక్టర్ చంద్రశేఖం "ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యతని వ్వాలని, అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి నిర్ణీత సమయం లోగా హాజరుకావాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధి కారులకు ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ గ్రీవెన్స్ హాల్ లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి ఫిర్యాదులను స్వీకరించారు.

**ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ,**

ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. దరఖాస్తు దారుకు వెంటనే రిప్లై ఇవ్వాలన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు నిర్ణిత సమయంలోగా రాకుండా, లేటుగా రావడం పై అసహనం వ్యక్తం చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ( 108 ) దరఖాస్తులు వచ్చాయని,అందులో 83 రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, ఇతర శాఖలకు సంబంధించి 25 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు.ఎన్నికలు పూర్తయి నందున, ఇక శాఖాపరమైన కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. క్రిస్మస్ పండగ సందర్భంగా జిల్లాలో క్రైస్తవులకు విందు భోజనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అట్టి విషయమై మండల,



నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో క్రైస్తవ కమిటీలు, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని కోరారు.మండల ప్రత్యేక అధికారులు తమతమ మండలాల్లో క్షేత్ర పరిధిలో తిరిగి, పూర్తిస్థాయిలో ఫీడ్ బ్యాక్ ఇవ్వాలన్నారు. తప్పనిసరిగా వసతి గృహాలను సందర్శించాలని, అన్ని సంక్షేమ వసతి గృహాలలో పిల్లలకు అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయా, భోజనం సక్రమంగా అందుతుందా అన్న విషయాలను పరిశీలించాలని తెలిపారు.వసతి గృహాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా కనె క్షన్స్ లేనట్లయితే సంబంధిత డి ఈ, ఏఈలకు వెంటనే నివేదిక నివ్వాలన్నారు.అన్ని గ్రామాలలో,వసతి గృహాలలో మిషన్ భగీరథ నీటి సరఫరా సవ్యంగా జరగేలా చూడాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు.అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖకు సంబంధించిన లక్ష్యాలు, పురోగతికి సంబంధించిన వివరాలను అప్డేట్ చేయాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ నగేష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిడికే 11వ ఇంక్లైన్ పాత రోడ్డు ను పునఃరుద్దరించండి

**యాజమాన్యం హామీ నిర్లక్ష్యం పై నిరసన దీక్ష చేపట్టిన గని పిట్ కార్యదర్శులు.**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే 11 ఇంక్లయిన్ లో పని చేస్తున్న కార్మికులు కొత్త రోడ్డు వల్ల ప్రమాదాలకు గురయ్యి మరణిస్తున్నారని...పాత రోడ్డు ను పునఃరుద్దరించాలని డిమాండ్ చేస్తూ గని చెందిన అన్ని యూనియన్ ల పిట్ కార్యదర్శులు ఈరోజు గని పై నిరసన దీక్ష చేపట్టారు. ఈ విషయం లో గత కొద్ది రోజుల క్రితం ఆందోళన చేయగా యాజమాన్యం డిసెంబర్ 11న పాత రోడ్డు ను పునఃప్రారంభం చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇంత వరకు అట్టి హామీ ని అమలు చేయనందున కార్మికుల భద్రత కోసం తిరిగి ఈరోజు నుంచి నిరసన దీక్ష చేపట్టడం జరుగుతుందని దీక్ష లో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. పాత రోడ్డు పునఃప్రారంభం అయ్యే వరకు గనిపై శాంతి యుతంగా ఈ దీక్షలు కొనసాగుతాయని వారు పేర్కొన్నారు. యాజమాన్యం స్పందించి తమ మొండి వైఖరి ని విడనాడి బొగ్గు ఉత్పత్తి కన్నా కార్మికుల ప్రాణాలు ముఖ్యం కనుక పాత రోడ్డు ను ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, ఐఎన్టీయుసి, బి.ఎం.ఎస్, సి.ఐ.టి.యు, హెచ్.ఎం.ఎస్.టిబిజికేఎస్ పిట్ కార్యదర్శులు ఎం.సంపత్, పృథ్వీ, భాస్కర్, శ్రీనివాస్, కుమార్, శంకర్ లు పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్జీ-3 జిఎం



**అగ్నిధార న్యూస్ మంథని :**తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రిగా నూతనంగా పదవీ బాధ్యతలను చేపట్టిన దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని సోమవారం ఆర్జీ –3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర రావు మర్యాద పూర్వకంగా కలిశారు.వారికి పుష్పగుచ్చాన్ని అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు.అలాగే ఈ నెల 23 న సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణము నందు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల ఆహ్వాన పత్రిక ను అందజేశారు.వారితో పాటు ఎస్ వో టు జీ ఎం జీ. రఘుపతి,ఏరియా సెక్యూరిటీ అధికారి ఈ. లక్ష్మీనారాయణ, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**పద్మశాలి ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు తలంబ్రాలు ఓడి బియ్యం**



**అగ్నిధార న్యూస్ (జగిత్యాల)** కొడిమ్యాల మండల కేంద్రంలో ఆలయ పునః ప్రతిష్ట మరియు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ ఆహ్వానం మేరకు అధ్యక్షులు చెన్న దేవేందర్ ఆధ్వర్యంలో పద్మావతి అమ్మవారు పద్మశాలి కుల బాంధవుల ఆడబిడ్డ తరపున కళ్యాణానికి చీరలు దోతులు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు ఓడి బియ్యం తల్వాల బియ్యం దండలు మరియు కళ్యాణానికి అవసరమయ్యేవి సంఘం తరపున కుల బాంధవులందరి సమక్యంలో పద్మశాలి మహిళలు అందరూ మంగళహారతులతో ఊరేగింపుతో తీసుకు వెళ్లడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు పద్మశాలి సేవా సంఘం కమిటీ మరియు ట్రస్ట్ కమిటీ సభ్యులు యువజన సంఘం కమిటీ సభ్యులు కుల బాంధవులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఫిర్యాదులను పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్)**
**సంచిత్ గాంగ్వార్**



**అగ్నిధారన్యూస్, వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లా జావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గాంగ్వార్ అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఐ.డి. ఒ.సి. ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్ పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.సమస్యలు పరిష్కరించటంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు.ఈ రోజు మొత్తం (49) ఫిర్యాదులు వచ్చినట్లు తెలియజేసారు. అంతకు ముందు వనపర్తి జిల్లాకు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గా నియమితులు అయి శనివారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఈరోజు ఉదయం జిల్లా అధికారుల సంఘం తరపున అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ కు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎన్నికలపై ఉత్కంఠ.. కంటిన్యూ

**హైదరాబాద్:** సింగరేణి ఎన్నికల నిర్వహణపై ఉత్కంఠ మరో మూడు రోజులు కొనసాగనుంది. ఎన్నికల వాయిదా కోరుతూ రాష్ట్ర ఇంధన శాఖ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్ను సోమవారం విచారించిన తెలంగాణ హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ 21వ తేదీకి వాయిదా వేసింది. సింగరేణిలో నాలుగేళ్లకు ఒకసారి ఎన్నికలు జరుగుతుంటాయి. ఈసారి ఎన్నికలు ఇప్పటికే ఆలస్యంగా కాగా.. డిసెంబర్ 27వ తేదీ నిర్వహించడానికి సిద్ధమయ్యారు . ఈ మేరకు ఎన్నికల నోటిఫికేషన్ కూడా విడుదలై.. ఎన్నికల నిర్వహణ కసరత్తులు జరుగుతున్నాయి. అయితే.. రాష్టంలో నూతన ప్రభుత్వం అధికారం చేపట్టడం తో పాటు వివిధ విభాగాల సమీక్ష, స్థానిక సంస్థల ఎన్నికలు, ఆ వెంటనే పార్లమెంట్ ఎన్నికలు ఉండే అవకాశం ఉన్నందున వాయిదా వేయాలని ఇంధన, వనరుల శాఖ కోరింది. మార్చిలో నిర్వహించుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఆ శాఖ కార్యదర్శి పేరిట పిటిషన్ దాఖలైంది.

# కామారెడ్డి అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేయాలి

**ఎం ఎల్ ఏ వెంకటరమణారెడ్డి**

**అగ్నిధారన్యూస్, కామారెడ్డి:** కామారెడ్డి నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరచి రాష్ట్రం, దేశంలోనే ఆదర్శ నియోజక వర్గం గా తీర్చిదిద్దుటలో అధికారులు నిబద్ధతగా చిత్తశుద్ధితో పనిచేయాలని, తన వంతు పూర్తి సహకారమందిస్తానని కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి కోరారు. నియోజకవర్గంలో అవినీతిరహిత పారదర్శక పాలన అందించాలన్నదే తన లక్ష్యమని అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా, నియోజక వర్గ, మండల స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి మాట్లాడుతూ కలెక్టరేట్ దేవాలయం , అధికారులు దేవుళ్ళ లాంటివారని ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా, ప్రజలకు సేవ బీచేసే భాగ్యం కల్పించిన ప్రభుత్వ ఆశయాలకనుగుణంగా పనిచేయాలని అన్నారు. మనం ఎంతో కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించామని, ఆ కష్టాలను గుర్తెరిగి , నా వల్ల ఎవరు నష్టపోరాదనే భావనతో భవిష్యత్తు తరాల కోసం పనిచేయాలని, గతం తిరగేస్తే ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయన్న ఆత్మ సంతృప్తి కలగాలని హితవు పలికారు. విధి నిర్వహణలో కొన్ని ఒత్తిడులు వచ్చినా నిబంధనల మేరకు పనిచేయాలని, ఒకరిపై నిందారోపణలు చేయరాదని, మన వ్యక్తిత్వం మంచిగా ఉండాలన్నారు. పరిపాలన శక్తివంతంగా ఉండాలని, విధి నిర్వహణ మానవతా దృక్పథం, నిజాయితీ కలిగి ఉండాలని సూచించారు. తనకు వ్యవస్థ పై గౌరవం ఉందని, జనానికి ఉపయోగపడే సమస్యల గురించి మాత్రమే అధికారులను అడుగుతానని, అధికారులు కూడా అంతే నిజాయితీగా స్పందిస్తూ వాస్తవాలను తెలపాలని కోరారు. నియోజక వర్గానికి సంబంధించి ఏ విషమైన సానుకూల దృక్పథంతో తననుకలవచ్చని, లేదా ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల ద్వారా అమలు పరుస్తున్న కార్యక్రమాలు, ప్రగతిలో ఉన్న




పనులు, వివరాలను శాఖల వారీగా అడిగ తెలుసుకున్నారు. త్వరలలో శాఖల వారీగా విడివిడి గా సమీక్షిస్తానని అన్నారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లా అధికారులు మంచి సమర్థులని, తమ శాఖల ద్వారా కేటాయించిన లక్ష్య సాధనలో బాగా కృషి చేస్తున్నారన్నారు. పనుల నిర్వహణలో ప్రజాప్రతినిధులకు సమాచారమందిస్తూ వారి సలహాలు, సూచనలు స్వీకరించడంతో పాటు పూర్తి సహకారమందిస్తారన్నారు. ఈ సందర్భంగా డిఆర్ డిఓ . మెప్మా, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, నీటిపారుదల, విద్యుత్, వైద్యం, విద్య, సంక్షేమ శాఖలు, ఆర్ అండ్ బి, పౌర సరఫరాలు, మున్సిపాలిటీ, అటవీ, లీగల్ మెట్రాలజీ, వ్యవసాయం పశు సంవర్ధకం, ,సెరికల్చర్, ఆర్.టి.సి, అగ్నిమాపకం, తదితర శాఖల ద్వారా అమలు పరుస్తున్న కార్యక్రమాలు, వాటి ప్రగతిని శానసభ్యులకు వివరించారు. ఈ ఖరీఫ్ లో 4 కోట్ల 43 లక్షల ధాన్యం సేకరించామన్నారు. 5500 మంది వీధి వ్యాపారులకు మూడు దఫాలుగా 10 వేలు, 20 వేలు, 50 వేళా చొప్పున ఆర్థిక సహాయం అందజేసి దేశంలో అగ్రస్థానంలో నిలిచామని కలెక్టర్ వివరించారు. మహాలక్ష్మి పథకం పట్ల మహిళల నుండి అపూర్వ స్పందన లభిస్తున్నదని , ఆర్.టి.సి. బస్టాండ్ కిటకిట లాడుతున్నాయని అన్నారు. కామారెడ్డి మునిసిపాలిటీల్లో బహిరంగ ప్రదేశాలు ఎక్కడా అన్యాక్రాంతం కాకుండా చూస్తామన్నారు. కామారెడ్డి పట్టణంలో రెండు రైల్వే వంతెనలు, 10 బ్రిడ్జిల నిర్మాణ ఆవశ్యకేత కలదని వివరించారు. ఈ సందర్భంగా అధికారులు శానసభ్యలను పుష్పగుచ్చాలు, శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు, డివిజనల్ స్థాయి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి మాకు రెండు కళ్ళు

**ప్రజా ప్రభుత్వాన్ని నడిపిస్తాం**

**మండల సర్వసభ్య సమావేశంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**అగ్నిధార న్యూస్ మంథని :** సోమవారం మంథని మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కొండ శంకర్ అధ్యక్షతన జరిగింది.సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ఎంపీటీసీలు సర్పంచ్ లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.తాను చాలాకాలం తర్వాత మంథని ఎంపీపీ కార్యాలయానికి రావడం జరిగిందని అన్నారు.తమ ప్రభుత్వం ఆలోచన సంక్షేమంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడం అని తెలియజేశారు.ప్రజల కోసం ప్రభుత్వమని వ్యక్తుల కోసం కాదని ఉద్ఘాటించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి సిటిజన్ చార్టర్ తీసుకొస్తామని తెలిపారు.పారదర్శక పాలన కోసం ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సహకరించాలని కోరారు.ఇప్పటివరకు ఒక తీరు ఇకనుంచి ఒక తీరుగా ఉండాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పదేసి సార్లు తిరగకూడదని అధికారులు తమ పరిధిలోకి వచ్చే సమస్యలను చొరవ తీసుకుని పరిష్కరించాలని అన్నారు.పరిష్కారం కానీ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. తహసిల్దార్ కార్యాల యానికి భూములకు సంబంధించి అనేక సమస్యలు వస్తాయని వాటి పరిష్కారానికి





ప్రత్యేక చొరవ చూపి పరిష్కరించాలని స్థానిక తహసిల్దార్ కు సూచించారు.మీరు మేము అందరం కలిసి పని చేయాలని అధికారులు ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను ప్రారంభించామని అన్నారు.సంక్షేమం అభివృద్ధి తమ ప్రభుత్వానికి రెండు కళ్ళు అని అన్నారు.గతంలో తాను స్థానిక ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ఎక్కువ నిధులు తేవడానికి కృషి చేశానని తెలిపారు.తాను నియోజకవర్గంలోని మండలాల అభివృద్ధికి నిధులు తేవడానికి కృషి చేస్తుంటే కొందరు దుష్ప్రచారం చేశారని అన్నారు.తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని నడిపిస్తామని మండల సమస్యల గురించి సమగ్రవంతమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. మేము అధికార యంత్రాంగానికి పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ఉపాధి కల్పనకు ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందో ఆలోచిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రతినిధులతో పాటు పాత్రికేయుల సహకారం కూడా ఉండాలని కోరారు. సర్పంచుల పెండింగ్ బిల్లుల గురించి మాట్లాడుతూ వాటిని ఎలా పరిష్కరించాలో ప్రభుత్వ పరంగా ఆలోచిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్, పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, తహసిల్దార్ రాజయ్య, ఎంపీడీవో రమేష్, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలలో అవినీతిని సహించను





**ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తాం**

**సర్వసభ్య సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి**

**అగ్నిధారన్యూస్, వనపర్తిజిల్లా:** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అధికారులు ప్రజాప్రతినిధుల తో పాటు ఎవరైనాఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడిన సహించేది లేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి అన్నారు.. ఇకనుండి వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు కాదు అది ప్రజా భవన్ ఏ పార్టీ వారైనా రావచ్చు నిర్భయంగా తన తో పని చేయించుకోవచ్చని ఎమ్మెల్యే అన్నారు సోమవారం ఎంపీపీ రఘు ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రజా ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. గత పది సంవత్సరాలపాటు వనపర్తి నియోజకవర్గంలో ప్రోటోకాల్ అంటూ లేకుండా పోయిందని వార్డు మెంబర్ మొదలుకొని సర్పంచ్ మున్సిపల్ చైర్మన్ ల వరకు ఒకరి ఆదిపత్యంలోని పరిపాలన కొనసాగిందని.. ఇకనుండి స్థానిక సంస్థలను బలోపేతం చేయడంతో పాటు ప్రజా ప్రతినిధులకు సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే గారు తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు గత కొంతకాలంగా గ్రామలలో నిధుల తో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు రాకపోవడంతో సర్పంచులు ఎంపీటీసీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎస్ ఎఫ్ సి నిధులతో చేపట్టిన పనులకు సంబంధించిన ఎంబిలను అధికారులు ఎంపీడీవో సమన్వయంతో సిద్ధంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే గారు సూచించారు.. వనపర్తి నుండి పెద్దమందడి కి వెళ్లే బిటి రోడ్డు ఇదివరకే రాజనగరం స్టేజి వరకు నిర్మించడం జరిగిందని త్వరలోనే అక్కడి నుండి పెద్దమందడి వరకు బిటి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభిస్తామని ఎమ్మెల్యే గారు తెలిపారు గతంలో పెద్దమందడి కి ఆర్టిసి బస్సు రాకుండా ఉండేదని తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన వారం రోజుల్లోనే పెద్దమందడి మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సును పున ప్రారంభించామని ఎమ్మెల్యే తెలిపారు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు మండల సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జడ్పిటిసి రఘుపతి రెడ్డి, ఎంపీడిఓ అబ్జాలుద్దీన్ సర్పంచులు వెంకట స్వామి, శ్రీనివాసరెడ్డి, రమేష్ యాదవ్, రాధాకృష్ణ, జయంతి, సిద్దయ్య తదితరులున్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులను సన్మానించిన ఎమ్మెల్యే



**అగ్నిధారన్యూస్, వనపర్తి జిల్లా:** సోమవారం పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామనికి వెళ్లే క్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి పెద్దమందడి మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ వెంకటస్వామి నివాసం దగ్గర గ్రామపంచాయతీ కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు నిబద్ధతతో పనిచేయడం వల్లనే నేడు గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉన్నాయని గ్రామపంచాయతీ కార్మికులను ప్రతి ఒక్కరు గౌరవించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలు నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత ఆలోచనలతో విద్యను అభ్యసించాలి



**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా:** విద్యార్థులు ఉన్నత ఆలోచనలు ముందుచూపుతో విద్యనభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపు నిచ్చారు సోమవారం పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే మెగా రెడ్డి సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యే మెగా రెడ్డి గారికి ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన తాను మొదటిసారిగా మద్దిగట్ల జిల్లా పరిషత్ పాఠశాలకు రావడం జరిగిందని తనకు ఎంతో సంతోషంగా ఉందని పాఠశాలలో ఉన్న టాయిలెట్స్ అసంపూర్తి భవన నిర్మాణాన్ని వెంటనే నిర్మించి విద్యార్థుల కు అందుబాటులోకి తెస్తామని పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్ ను పాఠశాలకు పంపించి ఒకటి రెండు రోజుల్లో మద్దిగట్ల పాఠశాలలో ఉన్న అసంపూర్తి పనులను పూర్తి చేస్తామని విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి ఆయన హామీ ఇచ్చారు పెద్దమందడి వనపర్తి నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు ఉన్నత ఆలోచనలతో విద్యలో రాణించి వనపర్తి నియోజకవర్గానికి రాష్ట్రస్థాయిలో పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అలాగే క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఎమ్మెల్యే గారు విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఈశ్వర చారి మదిగట్ల మోజర్ల ప్రజాప్రతినిధులు రెండు గ్రామాల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పురుగులన్నంపై ఆగ్రహించిన వనపర్తి ఎమ్మెల్యే



**అగ్నిధారన్యూస్, వనపర్తిజిల్లా:** వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం బండపల్లి పాఠశాలలో మధ్యాహ్నం భోజనంలో పురుగుల అన్నం వడ్డించారన్న విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సంబంధిత మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ పై ఆగ్రహ వ్యక్తం చేశారు. సోమవారం గోపాల్పేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు వడ్డించిన పురుగులన్నం పై మండల విద్యాధికారి పొంతననేని సమాధానం చెప్పడంతో ఎమ్మెల్యే ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పురుగుల అన్నం వడ్డించడానికి కారణమైన వ్యక్తులపై దృష్టి సారించి వెంటనే పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. చిన్నారి బాలబాలికలు నభ్యసించే అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గోపాల్పేట మండలంలో అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనం లేని వాటిని గుర్తించి అగ్రిమెంట్లను తయారు చేసే ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు.తన గెలుపునకు కారణమైన గోపాల్పేట మండలంలోని ప్రతి ఒక్కరిని వార్డు మెంబర్ నుంచి జెడ్పిటిసి వరకు అందర్నీ తన గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఓట్లతో ప్రజలు పొందిన మనము ప్రజాసేవకుల్లా పనిచేద్దామని అందరూ కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అధికారులను కోరారు. గత ప్రభుత్వంలో అధికారులు ప్రజాప్రతి నిధులు అందరూ ఇబ్బందులకు గురయ్యారని ఇకనుంచి ఆ పరిస్థితి ఉండదని ఆయన పేర్కొన్నారు. వనపర్తి లోనే ప్రభుత్వ క్యాంపు కార్యాలయం పేరును మార్చి ప్రజా భవన్ గా ఎప్పుడు ఎవరికీ ఎలాంటి సమస్యలు ఉన్న మనం కూర్చుని చర్చించుకోవచ్చునని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సంధ్య జెడ్పిటిసి భార్గవి ఎంపీడీవో హుస్సేన్ రఘు, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ మండల ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ ప్రారంభోత్సవం..



**అగ్నిధారన్యూస్, భీమారం:** జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని రాగోజిపేట నూతన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం రోజున వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించాడు. నూతన గ్రామపంచాయతీ ప్రారంభోత్సవం తర్వాత ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ప్రారంభించిన మొదటి గ్రామ పంచాయతీ కార్యక్రమంగా పేర్కొన్నాడు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మేని ఫెస్టోలో చెప్పినట్టుగా మొదటి రెండు గ్యారెంటీలను ప్రారంభించిందని సభలో పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాగోజిపేట గ్రామ సర్పంచ్ బాలసాని లహరిక మారుతి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు మాజీ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వనపర్తి ధ్వంసం కాదు.. నవనిర్మాణం జరిగింది

**అహంకారం కాదు.. ఆత్మసాక్షిగా పనిచేశాము**
**వనపర్తి అభివృద్ధి లక్ష్యంగా పనిచేయండి**
**వనపర్తి జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్**

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో సోమవారం వనపర్తి జిల్లా బిఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ మాట్లాడుతూ వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదివారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పై విమర్శించడం సరికాదని అన్నారు. ఓడిపోయిన వ్యక్తులపై అహకారం తో మాట్లాడడం సమంజసం కాదని, అధర్మానికి ధర్మాన్నికి జరిగిన ఎన్నికలో అధర్మం గెలించిందని అన్నారు. 30 సంవత్సరాల క్రితం ప్రస్తుత ఎమ్మెల్యే జీవిత ప్రస్థానం ఎక్కడ ఉన్నది ప్రస్తుతం ప్రజలు ఆశీర్వదిస్తే ఎన్నికైన నీవు ఆలోచించుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఇప్పటికీ ఎమ్మెల్యే మేఘారెడ్డికి కాంగ్రెస్లో సభ్యత్వం లేదని, మాజీ మంత్రి చిన్నారెడ్డిని, సీనియర్ కాంగ్రెస్ నాయకులను కలుపుకోకుండా ఒంటెద్దు పోకడలు చేస్తున్నావని విమర్శించారు. భూ కబ్జాలు విషయం లో గత 6 నెలల నుండి ఎమ్మెల్యే మాట్లాడుతున్నాడని, మాజీ మంత్రిపై చేసిన నిందలు 100 రోజులలో నిరూపించ లేకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో నల్ల చెరువు పనులను దక్కించుకున్న నీవు రూ.8 కోట్ల పనులకు రూ.11 కోట్ల రూపాయలను దక్కించుకొని చేసిన పనులలో చెరువు కట్టకు వాడిన మట్టిని ఎక్కడినుండి తీసుకొచ్చావు అని ప్రశ్నించారు. బుద్దారం లెఫ్ట్ రైట్ కెనాల్కు రూ. 20 కోట్ల అంచనా ఉంటే రూ. 60 కోట్ల రూపాయలకు ఎందుకు పెరిగిందని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. మాజీ మంత్రి దగ్గర ఉండి అన్ని పనులు చేసి తిన్నంటి వాసాలు లెక్క పెట్టావని అన్నారు. మాజీ మంత్రి ని తప్పు దోవ పట్టించి అవినీతి చేసింది ప్రస్తుత ఎమ్మెల్యేనే అని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడాలి కానీ నిందలు వేయొద్దని హితవు పలికారు. ప్రోటోకాల్ ప్రకారంగా క్యాంపు కార్యాలయం ప్రారంభం చేసినప్పుడు అధికారాలు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ప్రస్తుత ఎమ్మెల్యేకు విద్య లేదని మేము అనలేదని విజ్ఞానం లేదని అంటున్నామని అన్నారు. నిరంజన్ రెడ్డి మీద ఇంకో సారి వ్యక్తిగత దూషణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

**మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ**

ఎన్నికలో గెలుపు ఓటములు సహజం. రైతురుణ మాపి 90 శాతం పూర్తి చేస్తే మిగిలిన 10 శాతం ఇవ్వండి, రైతు బంధు సకాలంలో అందచేయండని, జరిగే అభివృద్ధి మీద దృష్టి పెట్టండి వ్యక్తిగత దుషనాలు వద్దు, ఏమైనా అవినీతి జరిగిందని అనిపిస్తే శాఖ పరంగా వెళ్ళండని అన్నారు. క్యాంపు కార్యాలయం లో ఉన్న చెట్ల ను తొలగించడంలో అటవీ శాఖ అధికారి అనుమతి ఉందా ఆ చెట్లు ఎక్కడికి వెళ్లాయని అన్నారు.

**వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ**

వనపర్తి కి ఒక చరిత్ర ఉందని ప్రతి ఒక్కరు హుందాగా పాలనను అందించాలని, వేనుక బడిన పాలమూర్ జిల్లా అభివృద్ధి చేందాలంటే రాష్టం సాధనతో సాధ్యం అవుతుందని తొలి జెండాను పట్టుకున్న నాయకుడు నిరంజన్ రెడ్డని అన్నారు. స్వల్ప ఓటమి పాలైన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు గా ఉండి నియోజకవర్గం లో లక్ష ఎకరాలకు నీళ్లు అందించి 2018 లో నామినేషన్ వేశారని గుర్తు చేశారు. మాజీ మంత్రి చేసిన అభివృద్ధి



కి మించి అభివృద్ధి చేసి ప్రజల మన్నలను పొందదని అన్నారు అన్నారు.

**నందిమల్ల అశోక్ మాట్లాడుతూ...**

గతం ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి కి మించి పని చేస్తన్నాని చెప్పకుండా వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదని అన్నారు. అహంకారం గా మీరు మాట్లాడుతూ ఆత్మభిమానం అని మాట్లాడం విడ్డురంగా ఉందని అన్నారు. వనపర్తి అభివృద్ధి విషయం లో పోటీ పడి పని చేయండని అన్నారు

**కోళ్ల వెంకటేష్ మాట్లాడుతూ**

గతంలో ఉన్న ఎమ్మెల్యేల మాదిరిగా మీరు కూడా పని చేయండని మాజీ మంత్రి భూ కబ్జాల మీద మాట్లాడుతున్నారు కదా మీ చేతిలో ప్రభుత్వం ఉంది పూర్తి విచారణ చెప్పటి వివరాలు ప్రజల ముందు పెట్టండి... మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేయండి, రోడ్ల విస్తరణ పూర్తి చేయండని అన్నారు. ఈ సమావేశంలో జాత్రు నాయక్, కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ, కంచె. రవి, పి.మహేష్, నాయకులు సదుర్ల రమేష్,జహంగీర్,యుగెందర్ రెడ్డి, వెంకటయ్య,దేవిశ్రీ ప్రసాద్,నిరంజన్,చంద్రయ్య ఆగుపోగు కుమార్,గంధం శాంతి తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి పోతే... ఇబ్బందులే



**వరంగల్ :** వరంగల్ ఇరిగేషన్ సీఈ పరిధిలోని డీఈ హోదా అధికారి గోపికృష్ణ ఏడాదిన్నర కాలంగా పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్నాడు. 2007లో ఇంజనీరింగ్ శాఖలో చేరిన గోపికృష్ణకు డిపార్ట్‌మెం ట్‌లో నిజాయితీపరుడిగా పేరు ఉంది. విజిలెన్స్, ఏసీబీ అధికారుల నివేదికల అనంతరం గోపికృష్ణను ఉన్నతాధికారులు 2016 మే 3న వరంగల్ యూనిట్‌లోని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఈగా నియమించారు. వరంగల్ యూనిట్(ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల పరిధిలో)లో చాలా తక్కువ సమయంలోనే ఆయన సమర్థవంతమైన పనితీరుతో కాంట్రాక్టర్లు, అధికారుల ఆట కట్టించారు. టీఆర్ఎస్ తొలి విడత ప్రభుత్వంలో నీటిపారుదల శాఖకు సంబంధించిన కీలక ప్రాజెక్టులు అమల్లోకి తీసుకువచ్చింది. రెండు ఉమ్మడి జిల్లాల్లో మిషన్ కాకతీయ ప్రొగ్రాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై గోపికృష్ణ రిపోర్టు చేయడంతో కొంతమంది అధికారులు సస్పెన్షన్‌కు గురయ్యారు. దాదాపు రూ. 50 కోట్ల పనులకు సంబంధించిన కాంట్రాక్టర్ల పనుల్లో అవినీతి వెలుగులోకి రావడంతో పెద్ద ఎత్తున రికవరీ చేయించగలిగాడు. మొత్తంగా పనిచేసిన నాలుగేళ్లలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఈగా తన ముద్రను వేయగలిగారు. విజిలెన్స్ డీఈగా నిజాయితీగా వ్యవహరించిన గోపికృష్ణపై మూడేళ్లుగా వివక్ష, కక్ష సాధింపు కొనసాగుతున్నట్లుగా ఆ శాఖ అధికారుల ద్వారా తెలుస్తోంది. 31-07-2020 వరకు వరంగల్ యూనిట్‌లోని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఈగా కొనసాగిన గోపికృష్ణను ఆ తర్వాత ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు బదిలీ చేశారు. గోపికృష్ణ ఈఎన్‌సీకి రిపోర్ట్ చేశారు. ఈఎన్‌సీ హైదరాబాద్‌లో పోస్టింగ్ ఇవ్వాలని సీఈసీడీ వో(చీఫ్ ఇంజనీర్, సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్)కు రిక్వెస్ట్ పెట్టుకున్నారు. అయితే గోపికృష్ణ తాను చెప్పిన ట్లుగా నడుచుకోలేని ఉద్దేశంతో ఓ ఉన్నతాధికారి పనిగట్టుకుని మరీ పోస్టింగ్ దాదాపు ఖరారైన అయిన సమయంలో ఇవ్వొద్దని ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. నీటిపారుదల శాఖలోని వ్యవస్థలన్నీ ఒకే గొడుగు కిందకు ప్రభుత్వం తీసుకువచ్చింది. రీ ఆర్గనైజేషన్ చేసిన తర్వాత ములుగు ఇరిగేషన్ సర్కిల్‌లో ఆఫీసులో 2021లో ఫిబ్రవరిలో డీఈగా పోస్టింగ్ ఇచ్చారు. ఏమాత్రం ప్రాధాన్యం లేని పోస్టులో కూర్చుబెట్టారు. 2023 సంవత్సరంలో జులైలో విజిలెన్స్‌లో డీఈగా పోస్టింగ్‌కు అవకాశం కల్పించా లని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా ఉన్న రవిగుప్తాకు గోపికృష్ణ దరఖాస్తు చేసుకున్నారు. గోపికృష్ణను విజిలెన్స్ పరిధిలోకి పంపివ్వడానికి ఆదేశాలివ్వాలని కోరుతూ అప్పటి స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్‌కుమార్‌కు రవిగుప్తా లేఖ రాశారు. గోపికృష్ణను విజిలెన్స్ డీజీ పరిధిలోకి బదిలీ చేస్తున్నట్టు ఆదేశిస్తూ.. 12 సెప్టెంబర్ 2023 ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులకు అనుగుణంగా 13-09-23న రిలీవ్ అయ్యారు. 14న విజిలెన్స్ డీజీకి రిపోర్ట్ చేశారు. 15న ఆర్డర్‌ను క్యాన్సిల్ చేస్తూ స్పెషల్ సీఎస్ మళ్లీ ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం. దీంతో తనకు న్యాయం చేయాలంటూ గోపికృష్ణ 09-10-23న హైకోర్టును ఆశ్రయించారు. అప్పటి నుంచి ఆయనకు ఇరిగేషన్ శాఖ ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. సర్వీసులో తాను ఉన్నట్లో లేనట్లో అర్థం కావడం లేదని డీఈ గోపి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఇప్పుడైనా తనకు న్యాయంజరుగుతుందనే ఆశతో ఉన్నారు.

# నూతన మల్టీప్లెక్స్ థియేటర్ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు





**అగ్నిధార న్యూస్ సుల్తానాబాద్:** సుల్తానాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మల్టీప్లెక్స్ సినిమా థియేటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, ఐటి మరియు శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పాల్గొని మల్టీప్లెక్స్ థియేటర్ ను ప్రారంభించారు. శ్రీధర్ బాబు మాట్లాడుతూ సినిమా హాల్లో సినిమా చూడడం వలన ఒక మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పాటుగా ఉంటుందని యువత ముఖ్యంగా జనరల్ నాలెడ్జ్ తో పాటు చక్కని సంస్కారం కూడా నేర్చుకోవచ్చని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణానికి అనుసంధానమైన గ్రామాల ప్రజలు సినిమాలు చూడడానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా గాని పెద్దపల్లి జిల్లా లాంటి నగరాలకు వెళ్లాల్సి వచ్చేదని ఇప్పుడు మన సుల్తానాబాద్ పట్టణంలోనే అందు బాటులోకి తీసుకొచ్చారని సినిమా థియేటర్ యజమానిని అభినందించారు. కానీ యువతి యువకులు సినిమాలలోనీ చెడును వదిలేసి మంచిని గ్రహించి నాలెడ్జ్ ను పెంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**



**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి** ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి లింగయ్య గ్రామ శివారులోని సర్వే నెంబర్ 337/బి లో గల 2 ఎకరాల పక్కన ఉన్న పౌల్ట్రీ ఫార్మ్ నుంచి నిత్యం దుర్గంధం వస్తుందని, అక్కడ పని చేస్తున్న సిబ్బంది అసభ్యంగా ప్రవర్తిస్తు న్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త బుర్ర గడ్డ మధుకర్ గౌడ్ తమ గ్రామంలో నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సిద్ధమవుతు న్నారని, వారి కోసం గ్రంథాలయ భవనం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శికి రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో రోడ్డు ప్రమాదం...

**ఒకరు మృతి..**
**ఏడు మంది యువకులకు తీవ్ర గాయాలు**
**కారు చౌటుప్పల్ ఎమ్మార్వో దిగా గుర్తింపు**

**రంగారెడ్డి :** చైతన్య పురి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ కమాన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదం కు గురైన కార్ చౌటుప్పల్ ఎం ఆర్ ఓ హరి కృష్ణ పేరుతో ఉన్నట్లు సమాచారం. ఎల్బీనగర్ - ఉప్పల్ రోడ్‌లో వేగంగా దూసుకుపోతున్న కారు రాజీవ్ గాంధీ నగర్ కమాన్ ను డి కొట్టడం తో కార్ లో ఉన్న 7 యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. గుర్తుతెలియని ఒక పాదాచారి చనిపోయారు. చౌటుప్పల్ ఎంఆర్ఓ కుమారుడు సాయి కార్తీక్ తన తండ్రి కారు ను తీసుకుని తన స్నేహితులతో కలిసి ఓ బర్త్ డే పార్టీకి వెళ్లగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో కారు ను సాయి కార్తీక్ డ్రైవ్ చేస్తున్నారని సమాచారం. ప్రమాదం లో గాయపడిన ఏడు గురిలో నలుగురు యువకులను గాంధీ ఆస్పత్రి కి తరలించి, సాయి కార్తీక్ తో పాటు మరో ఇద్దరు యువకులని కొత్త పేట ఓమ్ని హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం తీవ్ర స్థాయిలో జరగడం తో కార్ పూర్తిగా ధ్వంసమైంది. యువకులకు తీవ్ర గాయాలు కావడంతో అందరూ అపస్మారక స్థితిలో ఉన్నారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తుంది. చైతన్య పురి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పంట కాల్వల్లోకి వ్యర్థాలు




**వరంగల్ :** ములుగు మండలం మల్లంపల్లి గ్రామ శివారులో శ్రీ అచ్యుత ఆగ్రో ఇండస్ట్రీస్ బాయిలర్ రైస్ మిల్ ఏర్పాటు కొరకు యాజమాన్యం చుట్టుపక్క రైతులకు పంట నష్టం కలిగితే నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చి, తీరా రైస్ మిల్లును ఏర్పాటు చేసిన తర్వాత నిబంధనలు ఉల్లంఘిస్తూ.. బహిరంగంగానే నీటి వ్యర్థాలను సాగునీటి కాలువలలోకి మళ్లిస్తూ రైతుల పంటకు తీవ్ర నష్టం కలిగిస్తున్న పంట నష్టంపై యాజమాన్యం స్పందించకపోగా ప్రశ్నించిన రైతులపై దాడులు చేస్తూ.. భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..శ్రీ అచ్యుత ఆగ్రో ఇండస్ట్రీస్ పేరుతో పారా బాయిలర్ రైస్ మిల్ ఏర్పాటుచేసిన రైస్ మిల్ యజమాని నీటి శుద్ధి కోసం ట్యాంకులు నిర్మించకపోవడంతో బహిరంగ ప్రదేశంలో వ్యర్థపు నీటిని వదులుతుండటం వల్ల పంట కాలువలకు వెళ్లే నీటిలో కలుస్తూ సాగు నీరు కలుషితం అవుతుందని, వర్షాకాలంలో వర్షాల వల్ల రైస్ మిల్ వ్యర్థాలు వర్షపు నీటితో కొట్టుకొచ్చి పంట పొలాల్లో మేటలు పెట్టడం వల్ల పంటను తీవ్రంగా నష్టపోతున్నామని చుట్టుపక్కల పంట పొలాల్లో దుర్వాసన వల్ల పనిచేయడం కూడా కష్టమవుతుందని, కనీసం రైస్ మిల్లులో పనిచేసే సిబ్బందికి మనమూత్ర విసర్జన కోసం టాయిలెట్లు నిర్మించకపోవడంతో రైస్ మిల్ సిబ్బంది చుట్టూ ఉన్న పంట పొలాల్లో కాలకృత్యాలు తీసుకుంటున్నారని తద్వారా పొలాల్లో పనికి కూలీలు ఎవరు రావడంలేదని రైతులు తమ ఆవేదన వెళ్లబుచ్చుతున్నారు.శ్రీ అచ్యుత ఆగ్రో ఇండస్ట్రీస్ యాజమాన్యం పారా బాయిలర్ రైస్ మిల్లు ఏర్పరిచే ముందు చుట్టూ ఉన్న రైతులతో ధ్రువీకరణ పత్రం (ఎన్‌ఓసీ)కోసం తమ రైస్ మిల్ ద్వారా పంటలకు నష్టం వాటిల్లితే నష్ట పరిహారం చెల్లిస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చి రైతులతో ఎన్‌ఓసి పత్రాల పైన సంతకాలు తీసుకున్నాయి. తీరా బాయిలర్ రైస్ మిల్ ప్రారంభమయ్యాక అందులో నుండి వెలువడే వ్యర్థపు నీటిని పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశంలో విడిచిపెట్టడం ద్వారా చుట్టుపక్కల రైతుల పొలాల్లోని పంటలు నాశనం అవుతూ రావడంతో రైతులందరూ కలిసి యజమానిని సంప్రదించిన అందుబాటులోకి రాకపోవడంతో రైతులందరూ కలిసి బాయిలర్ రైస్ మిల్ వద్దకు వెళ్లగా అక్కడ ఉన్న సిబ్బందితో రైతులపై దాడి కూడా చేశారని తెలుస్తోందిమల్లంపల్లి లో పచ్చటి పొలాల మధ్య ఏర్పాటుచేసిన పారా బాయిలర్ రైస్ మిల్ యాజమాన్యం చుట్టుపక్కల రైతులకు చేస్తున్న పంట నష్టం సరిపోదని వారానికి రెండుసార్లు రైస్ మిల్ వ్యర్థాలను సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్, ట్రాక్టర్ల ద్వారా మల్లంపల్లి కి ఆనుకొని ఉన్న అటవీ ప్రాంతంలో పడవేస్తూ అటవీ సంపదకు ముప్పు కలగ చేస్తున్నారని, సాగులో లేని ఇతర రైతుల పంట పొలాల్లో కూడా వ్యర్థపు నీటిని డంపు చేసి పర్యావరణానికి ముప్పు కలిగేలా చేస్తున్నారని మల్లంపల్లి గ్రామ యువత యజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా మారుమూల గ్రామాల్లో పచ్చటి పొలాల మధ్య ఇండస్ట్రీలు ఏర్పాటు చేస్తామని రైతులకు నమ్మ పలికి తీరా చుట్టూ ఉండే రైతులు పంటను నష్టం కలిగించే తమ సొంత లాభం కోసం యాజమాన్యం నిబంధనలు గాలికి వదిలేయడం పట్ల సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు గాలికి వదిలేసే బాయిలర్ రైస్ మిల్ ల అనుమతులను రద్దు చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆర్థిక లోసుగులు పైనే దృష్టి



**హైదరాబాద్ :** తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ కొలువుదీరిన మొదటి రోజు నుంచే గత ప్రభుత్వ వైఫల్యాలపై దూకుడుగా వెళ్తోంది. ప్రస్తుతం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ముందు లోక్ సభ ఎన్నికలు ఛాలెంజ్‌గా మారాయి. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు చెక్ పెట్టాలంటే తామిచ్చిన హామీలను అమలు చేయడం చాలా కీలకమైన అంశం. ఈ నేపథ్యంలో సీఎంతో మాజీ ఆర్బీఐ గవర్నర్ భేటీ కావడం పొలిటికల్ ఇంట్రెస్టింగ్ గా మారింది. అయితే ఆర్థిక రంగంలో అంతర్జాతీయ స్థాయిలో విశేష అనుభవం కలిగిన రఘురామ్ రాజన్ గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీకి టచ్‌లో ఉంటున్నారు. రాష్ట్ర ప్రగతిలో భాగంగా పలు రంగాల్లో తిరుగులేని పురోగతి సాధించామంటూ బీఆర్ఎస్ ఇన్నాళ్లు ప్రజలను అబద్ధాలతో మభ్యపెట్టిందని అధికార పక్షం వాదిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రాన్ని విడుదల చేసి పదేళ్ల కేసీఆర్ సర్కార్ నిర్వాకాన్ని బట్టబయలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పదే పదే చెబుతున్నారు. ఇందులో భాగంగా వివిధ శాఖల ఆర్థిక పరిస్థితిపై వరుసగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. దీంతో కేసీఆర్ విషయంలో రేవంత్ రెడ్డి బిగ్ స్కెచ్ వేస్తున్నారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరుగా వినిపిస్తున్న వేళ అనూహ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ భేటీ కావడం ఆసక్తికరంగా మారింది.గతంలో ఆర్బీఐ గవర్నర్‌గా పని చేసిన అనుభవంతో పాటు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మాజీ ముఖ్య సలహాదారుగా కూడా పనిచేసిన రఘురామరాజన్ సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు, సీఎస్ శాంతి కుమారి, స్పెషల్ ఫైనాన్స్ సెక్రటరీ రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక రంగంలో తన అనుభవాలను సీఎంతో రఘురామ్ పంచుకున్నారు. అలాగే రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసి కూడా అమలుకు సాధ్యం కానీ హామీలు ఎలా ఇచ్చారని బీఆర్ఎస్ నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్న వేళ రేవంత్ రెడ్డికి రఘురామ్ రాజన్ భేటీ కావడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత ఏర్పడింది. సీఎం రేవంత్ రెడ్డి తామిచ్చిన హామీల అమలుకు అనుసరించాల్సిన కార్యాచరణ, గత ప్రభుత్వ హయాంలోని ఆర్థిక వైఫల్యాలపై ఫోకస్ పెట్టిన వేళ మాజీ ఆర్బీఐ గవర్నర్ సీఎంకు ఎలాంటి సలహాలు ఇచ్చి ఉంటారనేది ఆసక్తిగా మారింది.రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో పాల్గొని రాహుల్ వెంట నడిచారు. గతంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న పెద్దనోట్ల రద్దు నిర్ణయాన్ని సైతం ఆయన వ్యతిరేకించి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచారు. అలాగే రాహుల్ గాంధీ తెలివైన వాడని కితాబిచ్చారు. దీంతో రాబోయే లోక్ సభ ఎన్నికలే టార్గెట్ గా దేశంలో ఆర్థిక విధానాలపై రఘురామ్ రాజన్ వంటి వారి సలహాలు తీసుకుంటోందనే టాక్ వినిపిస్తోంది.

## బిజినెస్

# గ్రామీణులకు ప్రత్యేక పాలసీలు

**న్యూఢిల్లీ :** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యే 2047 నాటకి, అందరికీ బీమా అందించడంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ముఖ్య పాత్ర పోషిస్తుందని సంస్థ ఛైర్మన్ సిద్ధార్థ మొహంతి వెల్లడించారు. ఈ లక్ష్యాన్ని అందుకునేందుకు గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ప్రత్యేక పాలసీలను తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు తెలిపారు. భవిష్యత్తులో వీలైనంత ఎక్కువ మంది గ్రామీణులకు బీమా అందించడంపై ప్రధానంగా దృష్టి సారిస్తామన్నారు. సంస్థ వ్యాపారంలో వారి వాటా పెంచుతామని తెలిపారు. బీమా విస్తరణ కోసం బీమా నియంత్రణ సంస్థ ఐఆర్‌డీఏఐ 'బీమా విస్తార్' అనే సమగ్ర పాలసీని ప్రతిపాదించిందని వివరించారు. జీవిత, ఆరోగ్య, స్థిరాస్తి బీమాతో కూడిన పాలసీనే బీమా విస్తార్ అని వివరించారు. ఈ పాలసీలను విక్రయించేందుకు మహిళా ఆధారిత పంపిణీ ఛానెల్ ద్వారా బీమా వాహక్‌లను నియమిస్తామన్నారు. ప్రపంచంలో మనదేశం ప్రస్తుతం అయిదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. ప్రపంచ సగటుతో పోలిస్తే బీమా పంపిణీ మాత్రం దేశంలో తక్కువగా ఉంది. అందుకే గ్రామ పంచాయతీల స్థాయిలో బీమా వాహక్‌ల పేరిట ప్రత్యేక పంపిణీ ఛానెల్‌ను ఐఆర్‌డీఏఐ ప్రతిపాదించింది. అందుకు సంబంధించిన ముసాయిదా మార్గదర్శకాలను జూన్‌లో విడుదల చేసింది. బీమా పంపిణీ కోసం కార్పొరేట్ బీమా వాహక్‌లతో పాటు వ్యక్తిగత బీమా వాహక్‌లను నియమించాలని ఈ మార్గదర్శకాలు సిఫారసు చేశాయి. కార్పొరేట్ బీమా వాహక్‌లు సంబంధిత చట్టాలకు అనుగుణంగా నమోదు చేసుకోవాలి.. వీరిని బీమా సంస్థలు నియమించుకుంటాయి. వ్యక్తిగత బీమా వాహక్‌లను బీమా సంస్థలు/కార్పొరేట్ బీమా వాహక్‌లు నియమించుకుంటాయి. ఎల్ఐసీ తమ కార్యకలాపాల డిజిటలీకరణ కోసం డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టు 'డైవ్' (డిజిటల్ ఇన్నోవేషన్ అండ్ వాల్యూ ఎన్‌హాన్స్‌మెంట్)ను ప్రారంభించింది. దీని నిర్వహణకు ఒక కన్సల్టెంట్‌ను నియమించుకుంది. 'డైవ్ ప్రాజెక్టు ద్వారా మా వాటాదార్లు, వినియోగదార్లు, మధ్యవర్తులు, మార్కెటింగ్ వ్యక్తులు అందరికీ అత్యుత్తమ డిజిటల్ సదుపాయాలు అందించడమే మా లక్ష్యం' అని మొహంతి తెలిపారు. తొలి దశలో భాగంగా వినియోగదార్లను చేర్చుకునే ప్రక్రియను డిజిటలీకరిస్తామని వెల్లడించారు.



### నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ..



కొత్త వారం మ్నెదటి రోజు దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో తమ ప్రయాణాన్ని ముగించాయి. ఈ క్రమంలో ఫార్మా రంగంలోని కంపెనీలు లాభాలను నమోదు చేయగా.. రియల్టీ స్టాక్స్ నష్టాలతో సూచీలను కిందకు లాగాయి. మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచీ సెన్సెక్స్ 169 పాయింట్ల నష్టంతో నేడు ప్రయాణం ముగించగా.. మరో కీలక సూచీ నిఫ్టీ 45 పాయింట్ల నష్టాన్ని నమోదు చేసింది. ఇదే క్రమంలో బ్యాంక్ నిఫ్టీ సూచీ 281 పాయింట్లు కోల్పోయింది. ఇదే క్రమంలో నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ మాత్రం 89 పాయింట్ల లాభంతో తన ప్రయాణాన్ని ముగించింది. దీంతో కీలక బెంచ్ మార్క్ సూచీలు మూడు రోజుల వరుస లాభాల ర్యాలీకి నేడు బ్రేక్ వేశాయి. ఎన్ఎస్ఈలో బజాజ్ ఆటో, హిందాల్కో, సన్ ఫార్మా, అదానీ పోర్ట్స్, రిలయన్స్, హెచ్సీఎల్ టెక్నాలజీస్, హిందుస్థాన్ యూనీలివర్, బజాజ్ ఫైనాన్స్, సిప్లా, ఏషియన్ పెయింట్స్, టైటాన్, దివీస్ ల్యాబ్, ఐషర్ మోటార్స్, మారుతీ, టాటా స్టీల్, డాక్టర్ రెడ్డీస్ కంపెనీల షేర్లు లాభాలతో టాప్ గెయినర్లుగా తమ ప్రయాణాన్ని ముగించాయి. ఇదే క్రమంలో పవర్ గ్రిడ్, ఐటీసీ, టెక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, జేఎస్డబ్ల్యూ స్టీల్, ఇండస్ఇండ్ బ్యాంక్, అపోలో హాస్పిటల్స్, గ్రాసిమ్, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్ సర్వ్, టాటా కన్స్యూమర్, ఓఎన్జీసీ, యూపీఎల్, కోల్ ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, అదానీ ఎంటర్ ప్రైజెస్, ఎస్బీఐ లైఫ్, బీపీసీఎల్ కంపెనీల షేర్లు నష్టాలతో టాప్ లూజర్లుగా నేడు ముగిశాయి.

### పలు ఆపిల్ ఉత్పత్తులతో రిస్క్

**న్యూఢిల్లీ :** కొన్ని ఆపిల్ ఉత్పత్తుల్లో సెక్యూరిటీ లోపాలున్నాయని కేంద్ర ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ అయినా కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా హెచ్చరించింది. ఐఫోన్, యాపిల్ వాచ్, మ్యాక్ బుక్, ఐపాడ్, ఆపిల్ టివి ఆపరేటింగ్ సిస్టమ్‌లతో పాటు సఫారీ బ్రౌజర్‌లో ఈ భద్రతా పరమైన లోపాలను గుర్తించినట్లు పేర్కొంది. దీంతో వినియోగదారుల సమాచారాన్ని హ్యాకర్లు దొంగలించే ప్రమాదం ఉందని తెలిపింది. వినియోగదారులు వెంటనే తమ ఉత్పత్తులను లేటెస్ట్ సెక్యూరిటీ అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఐఒఎస్, ఐప్యాడ్ ఓఎస్ 17.2 కంటే ముందు వెర్షన్లు, ఐఒఎస్, ఐప్యాడ్ ఒఎస్ 16.7.3 కంటే ముందు వెర్షన్లు, మ్యాక్ ఒఎస్ సొనోమా 14.2, వెంట్యూరా 13.6.3, మానిటరీ 12.7.2, ఆపిల్ టివి ఒఎస్ 17.2, యాపిల్ వాచ్ ఒఎస్ 10.2, సఫారీ 17.2 కంటే ముందు వెర్షన్లలో లోపాలున్నాయని పేర్కొంది.



# 10 శాతం మంది ఉద్యోగుల తొలగింపు

**న్యూఢిల్లీ :** ఈ-కామర్స్ యునికార్న్ ఉడాన్ రూ.2800 కోట్ల మూలధనాన్ని సమీకరించిన తర్వాత తాజాగా 150 మంది ఉద్యోగులను తొలగించినట్లు తెలిపింది. ఉడాన్ తన సరఫరా గొలుసును బలోపేతం చేయడానికి, తాజా నిధులతో ఇతర సంస్థలతో తమ భాగస్వామ్యాన్ని పెంచడానికి ప్రణాళిక వేసినట్లు పేర్కొంది. ఇప్పటివరకు కంపెనీలోని ఎఫ్ఎంసీజీ బృందం దేశవ్యాప్తంగా పనిచేసేదని సంస్థ ప్రతినిధులు తెలి పారు. కానీ ప్రస్తుతం క్లస్టర్ వారీగా కార్యకలాపాలు నిర్వహిం చనున్నట్లు కంపెనీ ఒక నివేదికలో తెలిపింది. కొన్ని సంవత్స రాలుగా స్థిరమైన వ్యాపారాన్ని నిర్మించడానికి భారీగా పెట్టుబ డులు పెట్టామని, వ్యాపారాన్ని మరింత మెరుగుపరచడానికి, స్థిరంగా వృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. అయితే అందులో భాగంగా కంపెనీ ఇప్పటికే గణనీయమైన పురోగతి సాధించిందని కంపెనీ ప్రతినిధి ఒకరు తెలిపారు. కంపెనీ తాజాగా నవంబర్‌లో రూ.990 కోట్లమేర కన్వర్టబుల్ నోట్లను సేకరించిన తర్వాత ఉడాన్ 10 శాతం ఉద్యోగులను తొలగిం చినట్లు తెలిసింది. కంపెనీ కార్యకలాపాల్లో వస్తున్న మార్పుతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకు రూ.2800 కోట్లమేర నిధులు సమీకరించింది. గతేడాది జూన్ నుంచి నవంబర్ వరకు 500 మంది ఉద్యోగులను తొలగించింది. ఇదిలా ఉండగా 2025లో ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)గా స్టాక్‌మార్కెట్‌లోకి రానున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఉడాన్‌ను 2016లో ముగ్గురు ఐఐటీ పూర్వ విద్యార్థులు అమోద్ మాల్వియా, సుజీత్ కుమార్, వైభవ్ గుప్తా స్థాపించారు. వీరు గతంలో ఫ్లిప్‌కార్ట్‌లో పనిచేశారు.




## స్పోర్ట్స్

# కేఎల్ రాహుల్.. అరుదైన రికార్డ్?

వరల్డ్ క్రికెట్లో అరవీర భయంకరమైన జట్టుగా పేరు సంపాదించుకున్న సౌత్ ఆఫ్రికా జట్టును ఓడించడం అంటే అంత సులువైన విషయం కాదు. ప్రతి ఫార్మాట్లో కూడా అత్యుత్తమ ప్రదర్శన చేసే ఈ జట్టు ఇక ఈ మధ్యకాలంలో మాత్రం ఎందుకో చెక్కుదగ్గ ప్రదర్శన చేయడం లేదు. ఈ క్రమంలోనే వరుస ఓటములతో తీవ్రస్థాయిలో నిరాశ పరుస్తూ వస్తుంది. అయితే విదేశీ పర్యటనల్లో సౌత్ ఆఫ్రికా ప్రస్థానం ఎలా ఉన్నా ఇక సఫారీ గడ్డపై ఆ జట్టు ను ఓడించడం అంత సులువైన విషయం కాదు.ఏకంగా సౌత్ ఆఫ్రికా గడ్డపై ఉండే బౌన్సి పిచ్ లపై సౌత్ ఆఫ్రికా ప్లేయర్లు చెలరేగిపోతూ ఉంటారు. ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తూ ఉంటారు అని చెప్పాలి. అయితే అలాంటి సౌత్ఆఫ్రికాను వారి సొంత గడ్డమీద ఇటీవల టీమిండియా జట్టు ఓడించి అదరగొట్టేసింది. ఏకంగా భారత బౌలర్లు చెలరేగి పోవడంతో 116 పరుగులకే కుప్పకూలిపోయింది సౌత్ ఆఫ్రికా. బ్యాటింగ్ విభాగం ఇక ఆ తర్వాత స్వల్ప లక్ష్యాన్ని అలవోకుగా చేదించి మొదటి మ్యాచ్లో ఘనవిజయాన్ని అందుకుంది టీం ఇండియా. అయితే ఈ మ్యాచ్ కి కేఎల్ రాహుల్ సారధిగా వ్యవహరించాడు అన్న విషయం తెలిసిందే. దీంతో కెప్టెన్ గా రాహుల్ ఒక అరుదైన రికార్డు సృష్టించాడు. ఇప్పుడు వరకు ఎన్నోసార్లు పింక్ జెర్సీలో బరిలోకి దిగింది సౌత్ ఆఫ్రికా. ఇలా పింకు జెర్సీలో బరిలోకి దిగిన ఎన్నడూ కూడా ఓడిపోలేదు. అరవీర భయంకరమైన ప్రదర్శన చేసింది. కానీ మొదటిసారి ఆ జట్టుకు పింక్ జెర్సీలో పరాజయం ఎదురైంది. ఇలా పింక్ జెర్సీలో బరిలోకి దిగిన సౌత్ ఆఫ్రికా జట్టుపై వన్డే మ్యాచ్ లో విజయం సాధించిన తొలి భారతీయ కెప్టెన్గా కేఎల్ రాహుల్ నిలిచాడు. సాధారణంగా అయితే పింక్ జెర్సీలో మ్యాచ్ అంటే చెలరేగి ఆడే సఫారీలు ఇటీవల భారత్తో జరిగిన మ్యాచ్లో మాత్రం చతికిలబడ్డారు. దీంతో సౌత్ ఆఫ్రికా చేసిన 116 పరుగుల టార్గెట్ ను ఎంతో అలవోకగా బద్దలు కొట్టింది టీమిండియా.




## రింకుకి చాన్స్ దక్కలేదే?



గత కొంతకాలం నుంచి భారత క్రికెట్లో తెగ మారుమోగిపోతున్న పేరు రింకు సింగ్. ఈ ఏడాది జరిగిన ఐపీఎల్ సీజన్ ద్వారా అందరి దృష్టి తన వైపుకు తిప్పుకున్న ఈ యువ ఆటగాడు..ఇక భారత సెలెక్టర్ల చూపును కూడా ఆకర్షించాడు. ఈ క్రమంలోనే అతి తక్కువ సమయంలోనే టీమ్ ఇండియాలో ఛాన్స్ దక్కించుకున్నాడు. ఇక భారత జట్టులోకి వచ్చిన తర్వాత కూడా ఐపీఎల్ తరహాలోనే బ్యాటింగ్ విధ్వంసం కొనసాగిస్తూ ఇక భారత జట్టులో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా మారిపోతున్నాడు అని చెప్పాలి. అంతేకాదు టీమిండియాని ఎన్నో రోజులుగా వేధిస్తున్న ఫినిషర్ పాత్రకు తానే సరైన ఆటగాడిని అన్న విషయాన్ని తన అటు తీరుతో నిరూపిస్తున్నాడు రింకు సింగ్. ఇక ప్రస్తుతం భారత జట్టు టి20 ఫార్మాట్లో ఆడుతున్న ప్రతి సిరీస్ లోను రింకు చాన్స్ దక్కించుకుంటూ ఉన్నాడు అని చెప్పాలి. అయితే ఇక ప్రస్తుతం భారత జట్టు సౌత్ఆఫ్రికా పర్యటనలో ఉండగా టి20 సిరీస్ ముగించుకుంది. ఇక ఇటీవల వన్డే సిరీస్ కూడా ప్రారంభించింది అన్న విషయం తెలిసిందే. కేఎల్ రాహుల్ సారథ్యంలో బరిలోకి దిగిన టీమిండియా జోహాన్నస్ బర్గ్ వేదికగా మొదటి వన్డే మ్యాచ్ ఆడింది. ఇక ఈ మ్యాచ్ లో సౌత్ ఆఫ్రికా ను చిత్తుగా ఓడించింది భారత జట్టు. మొదటి బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికాను 116 పరుగులకే చాప చుట్టేసేలా బౌలింగ్ విభాగం చెలరేగిపోయింది. ఇక తర్వాత స్వల్ప లక్ష్యాన్ని బ్యాట్స్మెన్లు అలవోకగా చేదించారు. అయితే ఇటీవల టీ20లలో సిక్సర్లు ఫోర్లతో చెలరేగిపోతున్న రింకూ సింగ్ కి ఇక సౌత్ ఆఫ్రికా తో జరుగుతున్న మొదటి వన్డే మ్యాచ్లో ఓడిఐ అరంగేట్రం కూడా ఖాయమని అభిమానులు అందరూ కూడా అనుకున్నారు. కానీ ఊహించనీ రీతిలో మొదటి మ్యాచ్లో అతనికి చోటు తగ్గలేదు. దీంతో రింకు అభిమానులు అందరూ కూడా నిరాశలో మునిగిపోయారు అని చెప్పాలి. అయితే అంతకు ముందు జరిగిన టి20 సిరీస్ లో రెండు మ్యాచ్లలో రింగు సింగ్ రాణించాడు.

# సాయి సుదర్శన్ అరుదైన రికార్డ్?



ఇటీవల కాలంలో భారత జట్టులో చోటు సంపాదించుకున్న ఎంతో మంది యువ ఆటగాళ్లు.. తమ ఆట తీరుతో ఆకట్టుకుంటున్నారు అన్న విషయం తెలిసిందే. దేశవాళి క్రికెట్లో మెరుగైన ప్రదర్శన చేసి ఇక టీమిండియాలోకి వస్తున్న ప్లేయర్లు అంతర్జాతీయ క్రికెట్ లో కూడా ఎలాంటి ఒత్తిడి లేకుండానే ప్రదర్శన చేయగలుగుతున్నారు. అయితే ఇటీవలే సౌత్ ఆఫ్రికా తో జరుగుతున్న వన్డే సిరీస్ లో భాగంగా మొదటి వన్డే మ్యాచ్లో భారత జట్టులోకి అరంగేట్రం చేసిన సాయి సుదర్శన్.. తన బ్యాటింగ్ తో ఆకట్టుకున్నాడు. ఓపెనర్ గా బరిలోకి దిగి మంచి ప్రదర్శన చేశాడు అని చెప్పాలి..43 బంతుల్లో 9 బౌండరీల సహాయంతో 55 పరుగులు చేశాడు సాయి సుదర్శన్. సఫారీలు నిర్దేశించిన 117 పరుగుల లక్ష్య చేదనలో సాయి సుదర్శన్ శ్రేయస్ అయ్యర్ తో కలిసి రెండో వికెట్ కి 88 పరుగులు జోడించి టీమిండియా ఈజీగా విక్టరీ సాధించడంలో కీలక పాత్ర వహించాడు అని చెప్పాలి. అంతర్జాతీయ క్రికెట్లో అతనికి మొదటి మ్యాచ్ అయినప్పటికీ.. తడబడకుండా అరంగేట్రం మ్యాచ్లోనే అర్థ సెంచరీ చేశాడు. ఈ క్రమంలోనే సాయి సుదర్శన్ ఒక అరుదైన రికార్డును కూడా తన పేరుతో లికించుకున్నాడు. టీమిండియా తరఫున ఆడిన తొలి వన్డే మ్యాచ్ లోనే హాఫ్ సెంచరీ సాధించిన వారిలో 17వ బ్యాట్స్మెన్ గా నిలిచాడు సాయి సుదర్శన్. ఇక ఓపెనర్ గా ఇలా టీమిండియా తరఫున మొదటి మ్యాచ్ లోనే హాఫ్ సెంచరీ చేసిన నాలుగో ఆటగాడిగా నిలిచాడు. గతంలో రాబిన్ ఉతప్ప, కేఎల్ రాహుల్, రియాజ్ లు ఆడిన తొలి వన్ డే లోనే ఓపెనర్లుగా 50 ప్లస్ స్కోర్ చేశారు. ఇక ఇప్పుడు ఈ జాబితాలో ఈ తమిళనాడుకు చెందిన యంగ్ సెన్సేషన్ బ్యాట్స్మెన్ కూడా చెలరేగిపోయాడు. గత కొంతకాలం నుంచి దేశవాళీ టోర్నీలలో మంచి ప్రదర్శన చేస్తున్న సాయి సుదర్శన్.. ఇక ఇటీవలే ఐపీఎల్లో గుజరాత్ టైటాన్స్ తరఫున కూడా అదరగొట్టి అందరి చూపును తన వైపుకు తిప్పుకున్నాడు.

# మత్తు వదలరా 2 మరింత వేగంగా

2019లో ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన మత్తు వదలరా అనూహ్యంగా స్లీపర్ హిట్ కావడం ట్రేడ్ ని సైతం ఆశ్చర్యపరిచింది. స్టార్లే లేకుండా కొత్త కుర్రాళ్లతో దర్శకుడు రితేష్ రానా చేసిన థ్రిల్లింగ్ ప్రయోగం మంచి ఫలితాన్ని ఇచ్చింది.కీరవాణి గారబ్బాయి శ్రీసింహ కోడూరికి డెబ్యూనే సూపర్ హిట్ దక్కింది. విచిత్రంగా ఆ తర్వాత హీరోకు, దర్శకుడికి ఇద్దరికీ సరైన కెరీర్ దక్కలేదు. రితేష్ ని నమ్మి మైత్రి మూవీ మేకర్స్ హ్యాపీ బర్త్ డేకి మద్దతు ఇస్తే అదేమో దారుణంగా పోయింది. లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో డిఫరెంట్ గా తీశాడు కానీ జనాలకు అర్థం కాక ఫ్లాప్ చేశారు.ఇక శ్రీసింహ పరిస్థితి తెలిసిందే. తెల్లవారితే గురువారం, దొంగలున్నారు జాగ్రత్త, ఉస్తాద్, భాగ్ సాలే ఇలా ఒకదాన్ని మించి మరొకటి ఫ్లాపులు బాట పట్టించాయి. ఇలా లాభం లేదని మత్తు వదలరా 2కి ఈ కాంబో శ్రీకారం చుట్టబోతోంది. స్క్రిప్ట్ ఆల్మోస్ట్ అయిపోయింది. ఫిబ్రవరిలో షూటింగ్ మొదలుపెట్టి జూన్ కల్లా ఫస్ట్ కాపీ సిద్ధం చేసేలా మొత్తం ప్రణాళిక తయారు చేసుకున్నారని ఇన్ సైడ్ టాక్. అంటే నాలుగు నెలల్లో చిత్రీకరణ అయిపోతుంది. సంగీత దర్శకుడిగా కాల భైరవనే కంటిన్యూ కాబోతున్నాడు. కమెడియన్ సత్య ఇందులోనూ నవ్వులు పూయించడానికి రెడీ అవుతున్నాడు. వీళ్ళు కాకుండా మరికొంత క్రేజీ క్యాస్టింగ్ కోసం ప్లానింగ్ జరుగుతోందట. కాల్స్ షీట్స్ కన్ఫర్మ్ చేసుకున్నాక ఆర్టిస్టులను ప్రకటిస్తారు. దీనికి కూడా మైత్రినే సపోర్ట్ చేయనుంది. మంచి కంటెంట్ ఉంటే చిన్న సినిమాలకు ఆదరణ దక్కుతున్న నేపథ్యంలో మత్తు వదలరా 2ని పూర్తి ఎంటర్ టైనర్ గా తీర్చిదిద్దుతారని తెలిసింది. కథకు సంబంధించిన లీక్స్ రాలేదు కానీ క్రైమ్, కామెడీ, సస్పెన్స్ ఈ మూడింటిని బ్యాలన్స్ చేసేలా రాసుకున్నారని వినికిడి. 2024 వేసవి రిలీజ్ కు ప్లాన్ చేసుకున్న మత్తు వదలరా 2 శ్రీసింహా, రితేష్ ఇద్దరికీ బ్రేక్ ఇవ్వాల్సిన బాధ్యత తీసుకుంటోంది.







# అడివిశేష్, శృతిహాసన్ సినిమాకు ఇంట్రెస్టింగ్ టైటిల్..!

టాలీవుడ్ యంగ్ హీరో అడివిశేష్ కాంపౌండ్ నుంచి ప్రస్తుతం గూఢచారి 2 రాబోతున్న విషయం తెలిసిందే. కొంతకాలంగా సందేశాత్మక కథాంశాలతో సినిమాలు చేస్తున్న అడివిశేష్ తాజాగా లవ్ స్టోరీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను ఫైనల్ చేశారన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం ఈ మూవీకి డెకాయిట్ టైటిల్‌ను ఫిక్స్ చేశారని వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుందని ఇన్‌సైడ్ టాక్.

యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఉండబోతున్న ఈ చిత్రంలో శృతిహాసన్ ఓ పాట కూడా పాటబోతుందట. ఈ భామ మంచి సింగర్ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. హిందీ, తెలుగు భాషల్లో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే శృతిహాసన్ ఫస్ట్‌గ్లింప్స్‌ను విడుదల చేశారు. ముఖంపై స్కార్ఫ్ చుట్టుకొని తీక్షణ చూపులతో సీరియస్‌గా కనిపిస్తున్నది శృతిహాసన్. డెకాయిట్ ఫైనల్ అయితే ఈ ఇంట్రెస్టింగ్ టైటిల్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు సినీ జనాలు. తొలిసారి శృతిహాసన్, అడివిశేష్ కాంబోలో సినిమా వస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. షనీల్ డియో డెబ్యూ (డైరెక్టర్) ఈ చిత్రానికి కథనందిస్తూ దర్శకత్వం వహించనున్నాడు. శృతిహాసన్ రీసెంట్‌గా హాయ్‌నాన్నలో ఓడియమ్మా పార్టీ సాంగ్‌లో మెరిసి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా.. ఆసియన్ సునీల్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. శశి కిరణ్ టిక్కా దర్శకత్వంలో వచ్చిన 'గూఢచారి' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న 'జీ2' (%+%2) చిత్రానికి వినయ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నుడు. ఇప్పటికే అడివి శేష్.. 'జీ2' (%+%2) నుంచి ప్రీ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేయగా.. నెట్టింట హల్ చల్ చేస్తోంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌లపై టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# కొత్త వాళ్లకు ఎక్కువగా ఛాన్సులు

సమంత ఇప్పుడు కేవలం హీరోయిన్ మాత్రమే కాదు నిర్మాత కూడా. ఈ మధ్యే ఓ నిర్మాణ సంస్థను మొదలు పెడుతున్నట్లు ప్రకటించింది ఈ బ్యూటీ. ఇప్పటికే సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చిన సమంత.. త్వరలోనే మళ్లీ రీ ఎంట్రీ ఇవ్వనుంది. ప్రస్తుతానికి అయితే సినిమాలకు దూరంగా ఉంటూ.. కేవలం యాడ్స్ మాత్రమే చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఏడాది బ్రేక్ అనౌన్స్ చేసింది కాబట్టి అనుకున్నట్లుగానే ఆ బ్రేక్ యూజ్ చేసుకుంటుంది స్యామ్. త్వరలోనే మళ్లీ సినిమాలు చేయాలని చూస్తున్నా కూడా అవకాశాలు మంచివి వచ్చినపుడే ఓకే చేస్తాను అంటుంది. అనవసరంగా చిన్న సినిమాలు.. తన స్థాయికి సరిపోని సినిమాలు చేసి ఉన్న పేరు చెడగొట్టుకోలేనంటూ ఓపెన్‌గానే చెప్పేస్తుంది సమంత. అందుకే సినిమాలకు దూరంగా అయినా ఉంటాను కానీ పిచ్చి ప్రాజెక్ట్స్ మాత్రం ఓకే చేయనంటుంది. అన్నట్లుగానే తెలుగు నుంచి రెండు మూడు సినిమాలు వచ్చినా కూడా నో చెప్పేసింది ఈ భామ. అలాగే తమిళం నుంచి కూడా ఒకట్రెండు సినిమాలకు నో అనేసింది. ప్రస్తుతం ఈమె ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే ఉంది. అక్కడ్నుంచి హాలీవుడ్ వెళ్లాలని చూస్తుంది సమంత. అందుకు తగ్గట్లుగానే సినిమాలు కూడా సైన్ చేయాలని చూస్తుంది. ఇప్పటి వరకు అయితే ఒక్క సినిమా కూడా ఓకే చేయలేదు సమంత. మధ్యలో ఇంత ఖాళీ టైమ్ దొరకడంతో నిర్మాణ సంస్థ మొదలుపెట్టింది. ఈమె నిర్మాణ సంస్థకు కూడా ఆసక్తికరమైన పేరు పెట్టింది సమంత. ఓ పాత పాప్ ఆల్బమ్ ఆధారంగా ట్రాలాల బ్యానర్ అని పెట్టింది. ముందు ఇది ప్రకటించినపుడు అసలేం పేరు ఇది అని అంతా సర్చ్ చేసారు.



# ఇక ఫ్యాన్స్‌ను ఆపడం కష్టమే

ప్రభాస్ ఫ్యాన్స్ గత వారం రోజులుగా ఎదురు చూస్తున్న ట్రైలర్ వచ్చేసింది. మొదట విడుదల చేసిన ట్రైలర్‌పై మిశ్రమ స్పందన రావడంతో చాలా మంది అభిమానులు ఈ ట్రైలర్ పై భారీ అంచనాలు పెట్టుకోగా వారి అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా తీర్చిదిద్దారు. కేజీఎఫ్ ను తలదన్నేలా ఔట్ అండ్ ఔట్ యాక్షన్ ప్యాక్డ్ తో మొదటి నుంచి చివరి వరకు ప్రభాస్ ను మాత్రమే బాగా హైలైట్ చేస్తూ ట్రైలర్ కట్ చేశారు. 'చిన్నప్పుడు నీకో కథ చెప్పేవాడినంటూ పర్శియన్ రాజు గురించి చెబుతూ ఆ సుల్తాన్ సామ్రాజ్యానికి ఆపద వస్తే ఒక్కడికే చెప్పేవాడు.. అతను సుల్తాన్ కావాలనుకున్నది ఏదైనా తెచ్చి ఇచ్చేవాడు.. వద్దనుకున్నది ఏదైనా అంతం చేసేవాడు' అంటూ వాయిస్ ఓవర్ తో ప్రారంభమైన ట్రైలర్ ఆద్యంతం ప్రభాస్ అభిమానులను టార్గెట్ చేసి కట్ చేసినట్టు అర్థం అవుతుంది. సినిమాలో నటుల ఎలివేషన్ షాట్స్, బ్యా గ్రౌండ్ మ్యూజిక్ ఓ రేంజ్ లో ఉండగా ఇది వరకు చాలా సినిమాలలో వాడిన గన్నులను మించి ఇందులో మరో కొత్త స్టైల్ లో గన్స్ వాడడం గూస్ బంప్స్ తెచ్చేలా ఉన్నాయి. అన్నిటికన్నా ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ప్రబాస్ కనిపించిన ప్రతి సారి ఇచ్చిన బ్యా గ్రౌండ్ స్కోర్, ఇచ్చిన ఎలివేషన్ ఇది కదా మనకు కావాల్సింది, ఇది కదా అసలు ప్రభాస్ అంటే అనే రేంజ్ లో ఉన్నాయి. 'సలార్.. పార్ట్ 1 సీజ్ ఫైర్' పేరుతో మొదటి భాగం డిసెంబర్ 22న విడుదల అవుతున్న ఈ చిత్రంలో శ్రుతి హాసన్?, పృథ్వీరాజ్? సుకుమారన్?, బాబీ సింహా, జగపతిబాబు, టిన్నూ ఆనంద్, శ్రియారెడ్డి, ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఈ ట్రైలర్‌తో ప్రభాస్ ఫ్యాన్స్ సంబరాలు అంబరాన్నంటడం గ్యారెంటీ. మీరూ ఓ లుక్కేయండి.



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com